ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
గురువారం 20, మార్చి 2025 | 16 పేజీలు



# సీతారామ ప్రాజెక్టుకు.. అరకొర నిధులు



**బడ్జెట్ జనరంజకమన్న కాంగ్రెస్**
**ప్రాధాన్యత రంగాలకు విశ్వసించారన్న విపక్షాలు**

**మూడు జిల్లాలను సస్యశామలం చేసే సీతారామ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో అరకొర నిధులు మాత్రమే కేటాయించారు. బుధవారం అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తుండగా కాంగ్రెస్ పక్షం మాత్రం జనరంజకమైందని అభివర్ణించాయి. ప్రధానంగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహబూబాబాద్ జిల్లాలకు కలిపి 9లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 2017లో పనులు ప్రారంభించబడిన సీతారామ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వలేదు.**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

2017లో కేవలం 9వేల కోట్ల అంచనాతో ప్రారంభించబడిన సీతారామ ప్రాజెక్టు 2025నాటికి ఖర్చు 19వేల కోట్లకు చేరింది. బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ.699కోట్లు ఇచ్చారు. ప్రాజెక్టు పనులకు 643కోట్లు డిస్టిబ్యూషన్ పనులకు రూ.56కోట్లు కేటాయింపులు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో 7ఏళ్లుగా సాగుతున్నప్పటికి నిధులు లేకతో ప్రధాన కాల్వ సైతం పూర్తి కాలేదు. అంచనా వ్యయం మాత్రం 100శాతం పెరిగింది. ఈ బడ్జెట్‌లో 699కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల రాజకీయ పక్షాలతో పాటు రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గోదావరిజలాలను దుమ్ముగూడెం ఆనకట్టను తరలించి పాలేరు రిజర్వాయర్‌లోకి ప్రవహించడం వల్ల కృష్ణా, గోదావరి జలాలను అనుసందానం చేసినట్లు అవుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 7వేల కోట్లు ఖర్చుకాగా పనులు నత్తనడకగా నడిచాయి. అదే స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిధులు సక్రమంగా చేయకపోవడం పట్ల ప్రాజెక్టు పనులు

2వ పేజీలో...





# మంగలి కుంట.. మంటలు

- ఆలస్యంగా అసలు రహస్యం
- అనుకుని ఉన్న పట్టా భూములు
- ఇంతేసంగతులు
- ఆరు సర్వే నెంబర్లు లోతట్టులో ఉన్నాయి
- కన్వర్షన్-ఎల్ఆర్ఎస్‌లు వీలుకాదు
- త్రిశంకు స్వర్గంలో రూ.కోట్ల ఆస్తులు
- నివేదిక కోరిన జిల్లా కలెక్టర్
- విలవిల్లాడుతున్న భూయజమానులు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట పట్టణంలో అత్యంత ఖరీదైన వ్యాపార కూడలి "మంగలికుంట" పరిసరాలు. నిజానికి ఇక్కడ ఈరోజున ఆ పేరుతో ఎలాంటి కుంటా లేనప్పటికీ.,1980 దశకంలో పెద్ద చెరువే ఉండేది. కాల క్రమేణా అది అదృశ్యమై సంతమార్కెట్ గా రూపం మార్చుకున్న సంగతి ఐదుపదుల ప్రాయమున్న ప్రతీ స్థానికునికీ స ద్విదితమే. ఐతే చరిత్ర చెరదగు కదా., రెవెన్యూ రికార్డుల్లో నేటికీ దీనికి ఆనుకుని ఉన్న "ఆరు పట్టానెంబర్లు" మంగలికుంట లోతట్టులో ఉన్న విషయం బయటకు

2వ పేజీలో...

# ఆళ్లపల్లిలో.. అవినీతి రాజ్యం



**యథేచ్ఛగా ఇసుక దోపిడీ**

- ఇల్లందు కి అక్రమ రవాణా
- అభివృద్ధి పనుల పేరుతో దందా
- కూపన్‌లో చూపిన ట్రాక్టర్ ఎక్కడ
- అంతా దగాకోర్ల ముఠా
- తడబడుతున్న ఆర్ఐ
- నిద్ర నటిస్తున్న తహశీల్దార్
- అసలు ఆర్ఎఫ్‌లో వీళ్ళ కూపన్లేమిటో
- ఎన్‌జిటిలో ఫిర్యాదుకు సిద్ధపడ్డారా




2వ పేజీలో...

# బడ్జెట్‌లో సీతారామ ప్రాజెక్టుకు అరకొర నిధులు

**(మొదటి పేజీ తరువాయి..)**

పూర్తయ్యేటట్లు కనిపించడం లేదు. కేవలం జూలురుపాడు వరకు ప్రధాన కాల్వ నుంచి నీటిని తరలించి ఏన్కూరు వద్ద సాగర్ కాల్వకు లింకప్ చేసి మధిర, మధిర బ్రాంచ్ కాల్వకు సత్తుపల్లికి మాత్రమే నీటిని పంపుతున్నారు. గోదావరి జలాలు వృదాగా ప్రవహించి సముద్రంలో కలుపుతున్నారు. అలా వృదాగా పోకుండా మూడు జిల్లాల భూములను సస్యశామలం చేసేందుకు నిర్దేశించిన ఈ ప్రాజెక్టు పనులు నిధులు లేకపోవడంతో మందకోడిగా సాగుతున్నాయి. 2026 కల్లా ప్రాజెక్టును పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నప్పటికి ఆ మేరకు నీరు కేటాయించకపోవడం వల్ల అనుకున్న లక్ష్యానికి పూర్తి చేయడం కష్టం అనిపిస్తోంది. అలాగే మరో ప్రధానమైన ప్రాజెక్టు నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద 2.50లక్షల ఎకరాల భూమి సాగవుతుంది. 50ఏళ్ల క్రితం ఈ కాలువను 17మండలాలను సస్యశ్యామలం చేసేందుకు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎడమ కాలువకు దాని బ్రాంచ్ కాలువలకు పంట కాలువలకు మరమ్మత్తులు లేక నీరు ప్రవహించే పరిస్థితి లేదు. కాలువల్లో పేరుకు తీయకపోతే నీరు ప్రవహించే పరిస్థితి లేదు. జిల్లాలోనే అతి పెద్ద నీటి పారుదల ప్రాజెక్టు మరమ్మత్తులకు పైసా నిధులు కేటాయించలేదు.సాగర్ ఎడుమ కాలువను ఆధునీకరిస్తామని కాంగ్రెస్ చేసిన వాగ్ధానం నీటి మీద రాతలుగానే మిగిలిపోయింది. ఈ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా మిగిల్చలేదు.

**– మంత్రి భట్టి ఎత్తిపోతలకు రూ.39.90కోట్లు నిధులు మంజూరు**

ఆర్దిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మాత్రం తన నియోజకవర్గంలోని మధిర ఎర్రుపాలెం మండలాలను సస్యశామలం చేసేందుకు ఎర్రుపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు రూ.39.90కోట్లు నిధులు కేటాయింపు చేశారు. వైరా ప్రాజెక్టు వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి దాని నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మధిర ఆయకట్లుకు నీటిని పంపిణీ చేయనున్నారు. ఆర్దికశాఖ మంత్రి భట్టి విక్రమార్క జిల్లాలో తన నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయింపు చేసుకున్నారు. అలాగే తన నియోజకవర్గం మధిరతో పాటు వైరా నియోజకవర్గానికి నీళ్లు ఇచ్చేందుకు గాను వైరా ప్రాజెక్టు ఆధునీకరణ కోసం కేటాయింపులు చేశారు. నైజా నవాబుల కాలంలో నిర్మించిన వైరా ప్రాజెక్టుకు ఈ పదికోట్ల నిధుల వల్ల ఎంతో మేలు జరగనుంది. జిల్లాలో మరో ప్రధాన రిజర్వాయర్‌తో పాటు భక్తరామదాసు ప్రాజెక్టుకు అలాగే సీతారామప్రాజెక్టు వచ్చే నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లీంచేందుకు స్వరంగం కాలువ నిర్మాణానికి పైసా ఇవ్వలేదు. బయ్యారం ప్రాజెక్టుకు రూ.34కోట్లు, కిన్నెరసాని ప్రాజెక్టుకు రూ.13.33కోట్లు, తాలిపేరుకు రూ.7.30కోట్లు, లంకసాగర్‌కు లక్ష, గుండ్లవాగుకు రూ.21లక్షలు, మోడుకుంట వాగు 43.40లక్షలు, పెద్దవాగుకు రూ.46 కోట్లు, వైరా ప్రాజెక్టుకు రూ.10 కోట్లుకేటాయింపులు చేశారు. జిల్లాలో ముగ్గరు మంత్రులు ఉన్నప్పటికి ఆర్దికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆధిపత్యం నిధుల కేటాయింపు ద్వారా తేటతెల్లమవుతోంది.

**ప్రజా వ్యతిరేక బడ్జెట్ – బిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైంది. ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు కేటాయింపు ఎలా చేస్తారో ఈ బడ్జెట్‌లో చూపించలేకపోయారు. అమలు చేయలేని వాగ్ధానాలను ప్రజలకు ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు. బడ్జెట్‌లో సైతం ప్రజలకు సంక్షేమ పథకాలకు నిధులు కేటాయింపు చేయకుండా మోసగించారు.

**జనరంజక బడ్జెట్ – కాంగ్రెస్ (పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ డిసిసి అధ్యక్షులు)**



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బడ్జెట్ రూపకల్పనలో కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ప్రాజెక్టులకు సంక్షేమ రంగానికి విద్య, వైద్య రంగాలకు నిధులు కేటాయింపు చేసింది.

**సాగునీటి రంగాన్ని విశ్రమించారు – సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



బడ్జెట్‌లో సాగునీటి రంగాలను పూర్తిగా విశ్రమించారు. రాష్ట్రంలో పంట పోలాలకు నీరు అందక ఎండిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. తాము అధికారంలోకి వస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించేలా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారు. అన్ని వర్గాలకు ఈ బడ్జెట్ నిరాశ పర్చింది

**ఈ బడ్జెట్ అంకెల గారడి మాత్రమే – పోటు రంగారావు మాస్ లైన్ కార్యదర్శి**



కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో అంకెల గారడి తప్ప సంక్షేమ పథకాలను సాగునీటి రంగాలకు నిధుల కేటాయింపులను కేటాయించలేక పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం నైజాం ప్రజలకు అర్దమైంది. ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అధిక వాగ్ధాలను ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపుతున్నారు. దీనికి ప్రజలే బుద్ది చెబుతారు.

**ప్రజల ఆశలకు తగ్గట్టుగా లేదు– సిపిఐ జాతీయ సమితి సభ్యులు – భాగం హేమంత రావు**




ప్రజల ఆశలు నెరవేర్చడానికి సరిపోని రీతిలో ఈ బడ్జెట్ ఉంది. సమస్యల పరిష్కారానికి బడ్జెట్‌లో మార్గం చూపలేకపోయారు. హామీల అమలు కోసం రూ.56వేల కోట్లు కేటాయించడం ఆహ్వానించదగి నప్పటికి మిగిలిన హామీలు అమలు చేసే స్థితిలో లేరు. విద్యా, వైద్య రంగాలకు 7.5శాతం, 6శాతం నిధులు మాత్రమే కేటాయించి చిన్నచూపు చూపారు. ప్రజలపై భారాలు మోపకుండా ఇతర ఆదాయ మార్గాలను ప్రభుత్వం చూసుకోవాలి.

# మంగలికుంట మంటలు

**(మొదటి పేజీ తరువాయి..)**

వచ్చింది. ఇదిప్పుడు ఎందుకు చర్చనీయాంశమైందంటే.,ఈనెలాఖరుకి "ఎల్ఆర్ఎస్" దరఖాస్తులు–దరిమిలా ఆమోదాలకు గడువు ముగిసిపోతుంది కదా. అందువల్ల రెవెన్యూ–మున్సిపాలిటీ–గ్రామపంచాయతీ–ఇరిగేషన్ విభాగాలు సంయుక్తంగా పరిశీలన చేసి, సాంకేతిక అవరోధాలంటే గురి_స్తూ, విఘ్నాలు లేని వాటిని ఆమోదించడం చేయాల్సి ఉంది. కాబట్టి ఏ సర్వే నెంబర్లకు ఏవిధమైన చికాకులున్నాయో అన్వేషణ మొదలైంది. నిజానికి ఎల్ఆర్ఎస్ స్కీం బిఆర్ఎస్ హయాంలోనే పుట్టినప్పటికీ ఆరోజున ఈ చెరువులు–కుంటలు–లోతట్టులు అనే అవస్థలు లేవు. రేవంత్ సర్కార్ వచ్చాక "హైడ్రా హడావిడి" నేపథ్యంలో అధికార గణం ప్రతీదాన్నీ క్షుణ్ణంగా గమనిస్తున్న క్రమంలో.,మంగలికుంట వ్యవహారం తెరమీదకొచ్చింది. ప్రధాన పట్టణాల్లోని ఏ పట్టాభూములు వాటర్‌బాడీస్ కి సమీపంలో ఉన్నాయి ? లోతట్టు (లోలెయింగ్), బఫర్‌జోన్, ఎఫ్‌టిఎల్, ఈ మూటిండిలో ఏ క్యాటగిరిలోకి అవి వస్తాయి ? అనే అంశాలతో ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా పక్కా నివేదికలను సమీకరిస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగానే అశ్వారావుపేట మంగలికుంట జాతకం కూడా బయటపడింది.

**ఆరు సర్వేనెంబర్లకు విఘ్నాలు**

మంగలికుంట అనేది సర్వే నెంబర్: 1276లో 1.07 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. దీనికి ఆనుకుని ఉన్న 1310,1311,1312,1313,1321 సర్వే నెంబర్లు నిజానికి పట్టాలు. కానీ ఖాస్రా నుంచీ అశ్వారావుపేట రెవెన్యూ దస్త్రాల్లో ఇవన్నీ "మంగలికుంట లోతట్టు పట్టాభూములు" గా నమోదు చేయబడ్డాయి. అందువల్ల ఇందులో ఏవిధమైన శాశ్వత భవన నిర్మాణాలు చేయడానికి వీలులేకుండా పోతున్నట్లే. భద్రాచలం రోడ్‌లో ఉండే ఈ ప్రాంతం అత్యంత ఖరీదైంది. చదరపు గజం ధర గరిష్ఠంగా రూ.40వేలకు పైగా పలుకుతున్నది. 2000 సంవత్సరం నుంచీ డిమాండ్ మొదలయింది. రోడ్డుకి ఇరువైపులా దుకాణ సముదాయాలు నివాస గృహాల నిర్మాణం ఊపందుకుంది. ఇంతకు మించి ఈ పట్టణంలో వ్యాపారానికి అనువైన స్థలాలే లేకపోవడంతో మహానగరాల్లో లేని ధరలొచ్చి తిష్ఠవేశాయి. ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్న తరుణంలో హైడ్రా మహమ్మారి పుణ్యమాని పాత రోగాలన్నీ బయటపడుతున్నాయి. పైన చెప్పిన ఆరు సర్వే నెంబర్లలోని పట్టాభూములకు ఎల్ఆర్ఎస్ లేదా అగ్రికల్చర్ టు నాన్ అగ్రికల్చర్ కన్వర్షన్లకు అవకాశం దాదాపు లేనట్లే. కాగా అసలిక్కడ మంగలికుంటే లేనప్పుడు ఈ అవాంతరాలేంటని ఓ రెవెన్యూ ఉన్నతాధికారి వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా..,రికార్డుల్లో ఉన్నప్పుడు వాటిని తిరగరాయించుకునే ప్రయత్నాలు చేయాల్సిందే కదా.,అందుకు ఆయా యాజమానులు ఆవైపుగా ప్రయాణించక తప్పదు కదా.,అనడం ఇక్కడ గమనార్హం.

**అవి లోతట్టు నెంబర్లే : తహశీల్దార్ కృష్ణ**

ఈ ఆసక్తికర తాజా పర్యవసానంపై అశ్వారావుపేట తహశీల్దార్ వనం కృష్ణప్రసాద్ వద్ద ప్రస్తావించగా, అయన కూడా పై విషయాన్ని ధృవీకరించారు. తమ రికార్డుల్లో చాలా స్పష్టంగా ఆ ఆరు సర్వే నెంబర్లు మంగలికుంట లోతట్టువని నమోదయి ఉన్నాయన్నారు. అందువల్ల ఏవిధమైన వ్యవసాయేతర ప్రయత్నాలు చేయడానికి అవకాశం లేదని తేల్చి చెప్పారు.

# ఆళ్ళపల్లిలో అవినీతి రాజ్యం

**ఆళ్ళపల్లి–ప్రభాతవార్త**

ఆళ్ళపల్లి మండలమంతా ఓపక్కన రిజర్వ్‌ఫారెస్ట్ ఏరియాగా ఉండగా.,ఇల్లందు ఎంపిడిఓ–ఇక్కడి తహశీల్దార్, ఇద్దరూ కలిసి ఇసుక రవాణాకి కూపన్లు జారీ చేయడం ఇప్పుడు పెనువివాదమై కూర్చుంది. భద్రాచలం కు చెందిన ఓ పర్యావరణ గిరిజన ప్రేమికుడు దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో పిర్యాదుకు సిద్ధం కావడంతో అసలేం జరుగుతున్నదని ప్రభాతవార్త దృష్టిసారిస్తే విస్తపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏదో మాటవరసకి అలా "విస్తుపోయే విషయాలని" అనడంలేదు. నిజంగానే బాధ్యతగల అధికారులు ఇంతిలా నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటారా అని ఆశ్చర్యం కలుగుతున్నది. కేంద్ర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని ఇసుకని సేకరించడం చాలా పెద్ద నేరం. ఇందుకు సంబంధించిన సమగ్ర వివరాలను చట్టాలతో సహా ఇప్పటికే ప్రభాతవార్త పలుమార్లు ప్రజలముందుంచిన విషయం విజ్ఞులకు తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నుంచి మాత్రమే ఏదేని అత్యయిక స్థితిలో అలాంటి అనుమతులొస్తాయి. అదేమీ లేకుండానే ఎంతో పగడ్బందీ చట్టాలు కాపుకాస్తుండగా ఇల్లందు ఎంపిడిఓ కి ఆర్ఎఫ్‌లోని ఇసుకని తోడేసే అధికారం ఎవరిచ్చారో తేలాలి. ఓ కూపన్ రాసేసి, ఇదంతా ప్రజాహితం కోసమని, సిసి రహదారుల నిర్మాణమని, అందువల్ల మీ ప్రాంతంలోని అడవిని కాజేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఓ కాగితాన్ని ఆళ్ళపల్లి తహశీల్దార్ అడ్రస్‌తో రాసిపారేశారు. దీన్ని ఆధారంగా చేసుకుని ఇక్కడి తహశీల్దార్ రెచ్చిపోయారు. మీ ఇష్టానుసారం అటవీప్రాంతంలోని ఇసుకని తోడేసుకోండంటూ పచ్చజెండా ఊపేశారు. వీళ్ళిద్దరూ చేసింది తప్పే. అసలు వీళ్ళకా అధికారమే లేదు. సరే.,ప్రజాహితం కోసమని సరిపెట్టుకుందాం. ప్రజలకు సిమెంట్లు రోడ్లు అవసరమే కాదనడంలేదు. మరి ప్రైవేటు వ్యక్తులెవరైనా తమ వ్యక్తిగత అవసరాలకు ఓ ట్రక్కు ఇసుక తెచ్చుకుంటే వెంటపడి వేధించే అటవీ సిబ్బంది మరి ఇక్కడ ఎందుకు కిమ్మనడంలేదు. ఆ అవసరాలనూ తీర్చినప్పుడు ఇలాంటి వివాదాలు రావుకదా. దీనిపై భద్రాచలంకు చెందిన ఒకరు ఎన్‌జిటిలో ఫిర్యాదుకు రంగం సిద్ధం చేయడంతో విషయం మాదాకా వచ్చి, వార్తగా ఇస్తున్నాం.

**కూపన్‌లో చూపిన ట్రాక్టర్ ఎక్కడ**

ఆర్ఎఫ్ నిబంధనల వ్యవహారం అలా ఉంటే.,కూపన్ల భాగోతమూ గందరగోళంగా తయారైంది. ఇల్లందు ఎంపిడిఓ ఇచ్చిన కూపన్లలో చూపించిన ట్రాక్టర్ల నెంబర్లు రవాణాలో కనిపించడంలేదు. కూపన్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ నెంబర్ వేరు..,ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ వేరు. అసలు ఈ వాహనాలకు రిజిస్ట్రేషన్ నెంబర్లే ఉండటంలేదు. అంటే దీన్ని బట్టి అర్ధమవుతున్నదేమంటే.,ప్రజాహిత పనుల మాటున ఇసుకని అక్రమంగా తరలిస్తూ చీకటి వ్యాపారం సాగిస్తున్నారనేది సుస్పష్టం. అసలిదేంటో తెలుసుకుందామని ఆర్ఐ రామయ్యని పలుకరిస్తే ఆయన నీళ్ళు నమలడం అనుమానాల్ని మరింత పెంచింది. తహశీల్దారైతే ఫోనే తీయరు. దీన్ని బట్టి చూస్తే వీళ్ళకి అక్రమాలను అడ్డుకోగలిగే సామర్ధ్యమైనా లేకుండా ఉండి ఉండాలి.,లేదా వాటాలైనా ఖాయమై ఉండాలనే ఆరోపణలు ప్రజలనుంచి వ్యక్తమవుతున్నాయి. అడ్డూఅదుపూ లేకుండా కనీస వేగ నియంత్రణ లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో సాగుతున్న ఈ ఇసుక రవాణాతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు పక్కన నివసించే వారి కళ్ళనిండా ఇసుక రేణువులే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రనటించకుండా లేచి నిటారుగా నిలబడి అవినీతి–అక్రమాలకు అడ్డుగా నిలబడితే వారిపై పడుతున్న అపప్రదను తొలగించుకునే అవకాశం కాస్తయినా దొరుకుతుంది.

# ఆర్ఎంపిపై దాడి, హత్యాయత్నానికి పాల్పడిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు, అరెస్టు

**- ఎస్సై బి.సాయికుమార్**

**కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త :**

ఆర్ఎంపి పై దాడి, హ త్యాయత్నానికి పాల్పడిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు ఎస్సై బి. సాయికుమార్ బుధవారం తెలిపారు.అందుకు సంబంధించిన వివరములు ఎస్సై సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వద్దే రంగారావు కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో ప్రథమ చికిత్స పనులు ముగించుకొని ఒంటరిగా ఇంటికి మోటార్ సైకిల్ పై వెళుతుండగా అదే గ్రామంలో ఆర్ఎంపీ గా పని చేస్తున్న వేముల రాధాకృష్ణ, మరో ఐదుగురు కాపు కాసి పథకం ప్రకారం దాడి, హత్యాయత్నానికి పాల్పడ్డారు.అటుగా ప్రయాణికుడు మోటార్ సైకిల్ పై వస్తుండడంను గమనించి వారు పరారీ అయ్యారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ బాధితుడు వద్దే రంగారావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దాడి, హత్యాయత్నానికి పాల్పడిన నెమలిపురికి చెందిన ఆర్.ఎం.పి వేముల రాధాకృష్ణ, ధారావత్ ఈశ్వర్, దారావత్ నాగలక్ష్మి, ఖమ్మం కు చెందిన కుక్కల కార్తీక్, పుచ్చకాయల సుమంత్, కొత్తపల్లి వేణు ల పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి కారు, ఇనుప రాడును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. కొత్త కమలాపురం నుండి వచ్చి తన గ్రామంలో ఆర్ఎంపి వద్దే రంగారావు ప్రథమ చికిత్స లు చేస్తుండటంను జీర్ణించుకోలే క తనకు తగిన గిరాకి రావడం లేదని, జనాల్లో కూడా ఆదరణ తగ్గుతుందని భావించి రంగారావును హతమార్చాలని నిర్ణయించుకొని నెమలిపురి గ్రామానికి చెందిన ఇద్దరినీ, ఖమ్మం కి చెందిన ముగ్గురిని పురమాయించి మరో ఆర్ఎంపి వేముల రాధాకృష్ణ దాడి, హత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని కారు, ఇనుప రాడును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**-యువకుడు దుర్మరణం**

**బూర్గంపహాడ్ ,మార్చి 20,ప్రభాతవార్త:**



లారీ ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన బూర్గం పహాడ్ మండలంలో చోటుచేసుకుంది .ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం దుమ్ముగూడెం మండలం రామారావు పేట గ్రామానికి చెందిన వర్స వీరస్వామి కుమారుడు వర్ష చైతన్య(17) సందేళ్ల రామాపురంలో తన మేన మామ నాగరాజు ఇంట్లో ఉంటూ కృష్ణ సాగర్ లోని ఐటిఐ కాలేజీలో చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఆతుకూరి రాకేష్ తో కలిసి బైక్ మీద ముసలిమడుగు



వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా వెనకనుంచి వేగంగా బైక్ నీ లారీ ఢీకొనడంతో లారీ కింద ఇద్దరు పడిపోయారు .చైతన్య అక్కడికక్కడే మరణించాడు . రాకేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు ఎస్ఐ రాజేష్ కి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం వారిని హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు . మృతుని తండ్రి వర్స వీరస్వామి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తపాలా ఉద్యోగిపై కేసు నమోదు

**చింతకాని ప్రభాతవార్త మార్చి 19:**

మండలంలోని చిన్న మండవ బ్రాంచ్ తపాల ఉద్యోగుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల మీరా తెలిపారు గొలమందల రాంబాబు 2012నుంచి 2021 విధులు నిర్వహించినరని ఈ బ్రాంచ్ పరిధిలో 66మంది ఖాతాదారులకు 6.44 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసినట్లు ఖమ్మం సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ వీరభద్రస్వామి ఫిర్యాదు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ ఫిర్యాదు మెరకు విచారణ లో గొల్లమందల రాంబాబు అవినీతికి పాల్పడ్డారు తేలడంతో అతని విధులు నుంచి తొలగించినట్లు వివరించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడునని విద్యాశాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం4:00 గంటల నుండి 6:00 గంటల వరకు ఎటపాక 132కేవీ సబ్ స్టేషన్ లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా కొత్తగా లోడ్ చేంజ్ చేయడానికి మరియు లైన్ మరమ్మత్తుల కోసం 2గంటలపాటు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కావున ఈ ముందస్తు సమాచారాన్ని స్వీకరించి ఒక 2 గంటల పాటు సప్లే వచ్చేవరకు సహకరించాలని విద్యుత్ వినియోగదారులను కోరారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు కు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీకు ధన్యవాదాలు

**చర్ల, ప్రభాతవార్త :**



అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకు చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ ..బీసీలకు న్యాయం జరగటానికి ముఖ్య కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకుల పోరాటం ఫలితంగా తిరిగి రీ సర్వే చేశారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ నెరవేరిందని, బిఆర్ఎస్ పార్టీ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో బీసీలకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్దేనని అన్నారు.సమావేశంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో.అయినవోలు పవన్, చర్ల టౌన్ అధ్యక్షులు ఇరస వడ్ల రాము, బీసీ సెల్ మండల అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తోటపల్లి మాధవరావు, బత్తుల వీరన్న, సంతపురి సతీష్ ,వేములవాడ క్రిష్ణ, గోసుల సునీల్, పోలూరి రమేష్, గోలీకర్ ప్రేమ్, బట్ట కొమరయ్య, బంటు వేంకటేశ్వరరావు, గుమ్మల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గేట్ పలితాల్లో సారపాక యువకుడి ప్రతిభ

**సారపాక ,మార్చి 20,ప్రభాతవార్త:**



బుధవారం విడుదలైన గేట్ ఫలితాల్లో మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన యువకుడు పంపన .చరణ్ తేజ ప్రతిభ చాటారు. జాతీయస్థాయిలో 1,061వ ర్యాంకును సాధించాడు. దీంతో ఈయనకు దేశంలోని అత్యుత్తమ కళాశాలలో సీటు వచ్చే అవకాశం మెండుగా ఉన్నాయి. తల్లిదండ్రుల పంపన రమేష్. ప్రోత్సాహంతో పాటు ఉత్తమ ర్యాంకును సాధించానని చరణ్ తేజ తెలిపారు. గేట్ పలితాల్లో ఉత్తమ ర్యాంకును సాధించిన విద్యార్థిని స్థానికులు, మండల ప్రజలు, తోటి మీడియా మిత్రులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదగాలని మండల ప్రజలు ఆకాంక్షించారు.

## నేరాలు-దారుణాలు

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి..



**- యాక్సిడెంట్లో టేకులపల్లి మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ మృతి**

**టేకులపల్లి, మార్చి 19, ప్రభాతవార్త:**

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టడం వల్ల టేకులపల్లి వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారని ఎస్ఐ పోగుల సురేష్ తెలిపారు. మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్కు దేహశుద్ధి

**- కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో 8వ తరగతి చదువుతున్న బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన ఘటన చోటుచేసుకుంది . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల గా ఎనిమిదో తరగతి బాలికపై చెయ్యి వేసి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని బాలిక తల్లిదండ్రులకు తెలపగా వారు, గ్రామస్తులు కలిసి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఈ ఉపాధ్యాయుడు డిప్యూటేషన్పై వచ్చినా అభం శుభం తెలని అమాయకమైన బాలిక పై కన్నేసాడని గ్రామస్తులు ఆరోపించారు. తండ్రి వలె సమాజంలో ఎలా బతకాలని, పోటీ ప్రపంచంలో పోటీ పరీక్షలు ఎలా రాయాలి ప్రభుత్వపరమైన ఉద్యోగాలు ఎలా సాధించాలి అని చదువు నేర్పే అంటూ ఉపాధ్యాయుడు కీచకుడు అవడం సభ్య సమాజానికి నేర్పించేటిదీ ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థినులపై రోజురోజుకూ అఘాయిత్యాలు పెరుగుతూనే ఉన్నాయి.కంటికి రెప్పలా చూసుకోవాల్సి న విద్యార్థినులపై కన్నేస్తున్న కొంత మంది ఉపాధ్యాయులు వారిని లొంగతీసుకునేందుకు యత్నిస్తుండటం సమాజానికే మాయని మచ్చగా తయారవుతుంది.జిల్లాలో మండలంలోఇలాంటి ఘటనలు ఈ మధ్య కాలంలో అధికమయ్యాయి. ఉపాధ్యాయుల రూపంలో కీచకుల మధ్యలో అన్నెం పున్నెం ఎరుగని విద్యార్థినుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని తల్లిదండ్రలు ఆవేదన వ్యక్తం పరుస్తున్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండడం పై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా వారికి మాత్రం రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువు నేర్పే గురువులను బ్రహ్మతో, విష్ణువుతో, మహేశ్వరుడితో పోల్చుతారు.. విలువలు నేర్పే గురువుకు సమాజంలో ఎంతో గౌరవ మర్యాదలు లభిస్తాయి. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు సభ్యత, సంస్కారం, సంప్రదాయం, నైతిక విలువలు నేర్పే మహోన్నత వ్యక్తిగా చూస్తారు. అలాంటి గురువులు నీతి తప్పుతున్నారు. వారిలో నిద్రాణమై ఉన్న కామ పిశాచిని నిద్రలేపుతున్నారు. తమ సంరక్షణలో ఉండి చదువుకునే విద్యార్థినులను కన్న బిడ్డల్లా చూడాల్సి ఉన్నా, వారిలో ఆడతనాన్ని ఆశగా చూస్తున్నారు. ఆశపడుతున్నారు. వంకర బుద్ధులను ప్రదర్శిస్తున్నారు. విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నారు. లైంగికంగా వేధింపులు బయటకు పొక్కకుండా లోలోపలే దాచేసే ప్రయత్నాలు జరిగినా పేరెంట్స్ గట్టిగా ఫైట్ చేయడంతో పోలీస్ కేసుల వరకు వెళ్లింది.బాలిక తల్లీదండ్రులు బోడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు బోడు ఎస్ఐ పి శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధమైన పరీక్షా కేంద్రాలు

## -భద్రాచలం మండల విద్యాధికారి రమ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




పదవ తరగతి పరీక్షలకు పరీక్ష కేంద్రాలు సంసిద్ధమయ్యాయని భద్రాచలం మండల విద్యాశాఖాధికారి తోటమళ్ళ రమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భద్రాచలం మండలంలో పదవ తరగతి పరీక్షలకు 5 పరీక్ష కేంద్రాలని కేటాయించారని, ఇందులో 966 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని,అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు అమర్చబడ్డాయని, పరీక్షకు సంబంధించిన అన్ని వసతులను ఏర్పాటు చేశామని,పరీక్ష పేపర్ల లీకేజీ ను అరికట్టుటకు ఈసారి పరీక్ష పేపర్లపై క్యూపీ కోడ్ ప్రతి పేజీకి సీరియల్ నెంబర్ ని ముద్రించారని, జిల్లాలో పరీక్షలపై ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేశారని తెలియజేశారు. పరీక్షా హాలులోకి మొబైల్ ఫోన్స్ కానీ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని అనుమతి లేదని, పరీక్ష సమయంలో పట్టణంలో 144 సెక్షన్‌ని అమలు చేస్తారని, జిరాక్స్ సెంటర్స్ మూసి వేస్తారని, విద్యార్థులను పరీక్ష హాల్లోకి ఉదయము 8.30 నిమిషాల నుండి 9.35 నిమిషాల వరకు అనుమతిస్తారని,విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో మంచిగా పరీక్షలు రాయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.

# 2025-26వ వార్షిక బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అడ్రస్ గల్లంతు

## -బిఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ అంకెల గారడిగా ఉందని భద్రాచలం భద్రాచలం మాజీ నియోజకవర్గం ఇంచార్జ్ మానె రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈ బడ్జెట్ లో మొండి చేయి చూపారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఈ బడ్జెట్ లో [illegible]ని దుయ్యబట్టారు.అదేవిధంగా వృద్ధులు,దివ్యాంగుల పెన్షన్ పెంపు హామీలు ఏమైపోయాయని, మహిళలకు రూ.2500లు, తులం బంగారం వంటి హామీలను బంగాళాఖాతంలో కలిపారని, రైతులకు రూ.15 వేల రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలకు గోవిందా గోవిందా అంటూ మంగళం పాడేసారని, రైతులకు వ్యవసాయ రంగానికి తాగునీటి సరఫరా కోసం బడ్జెట్లో నిధులు నిల్, వైద్య ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విద్యారంగాన్ని తుంగలో తొక్కేసారని కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓట్లు వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని మానే రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు.

# సీఆర్‌పీఎఫ్ బలగాల ఆధ్వర్యంలో సివిక్‌యాక్షన్ ప్రోగ్రాం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ స్థాపన దినోత్సవం సందర్భంగా ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాకేష్ అగర్వాల్ (కమాండెంట్ 217 బెటాలియన్) అగ్గార్ ఫర్ ది సెంట్రల్ రిజర్వ్ పోలీస్, 217వ పోలీస్ ఆధ్వర్యంలో) ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాకు చెందిన కిస్టారం పోలీస్ స్టేషన్‌కు చెందిన విజయ్ శంకర్ (కమాండెంట్ 217 బిఎన్.) నేతృత్వంలో పలోడి క్యాంపులో సీఆర్‌పీఎఫ్ యొక్క బీ/217వ కార్ప్స్ ద్వారా సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అమితవ్ సాహు (సీఎంవో), 217వ కార్ప్స్ అసిస్టెంట్ కమాండెంట్ నితీష్ కుమార్‌లు కలిసి నక్సల్స్ ప్రభావితప్రాంతాల్లో ప్రభుత్వ సౌకర్యాలు లేవని ప్రజలకు అవగాహన కల్పించి హింసను విడనాడి సమాజ స్రవంతిలో చేరాలని,తమ పిల్లలను చదివించడం ద్వారా ప్రజలు మెరుగైన జీవితాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సైకిళ్లు, దుప్పట్లు, పాత్రలు, సోలార్ లైట్లు, ఫద్వా, టెలివిజన్, స్కూల్ యూనిఫాం, బ్యాగులు తదితర వస్తువులను పంపిణీ చేశారు. దీంతో పాటు సుదూర గ్రామస్థులకు వైద్య సదుపాయాలు అందించేందుకు డాక్టర్ అమితవ్ సాహు (సీఎంఓ) ఆధ్వర్యంలో పాలోడి, ఆమపెంట, కాసారం, సానంపెంట నుంచి వచ్చే గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరాన్ని బట్టి మందులు పంపిణీ చేసి ఆ ప్రాంతంలో ప్రబలుతున్న వ్యాధులపై అవగాహన కల్పించి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.

# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

## -ప్రధానోపాధ్యాయురాలు రవిలా దేవి

*బూర్గంపహాడ్ ,మార్చి 20,ప్రభాతవార్త:*




విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించవచ్చునని ప్రధానోపాధ్యాయురాలు రవిలాదేవి అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, చెడు అలవాట్లు కలిగి ఉండకూడదు అని, లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని, తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతాయి అని, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి గణిత ఉపాధ్యాయుడు నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థుల "భవిష్యత్తు" బాటకు తొలిమెట్టు పదవతరగతి అని, అత్యుత్తమ మార్కులను సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని కోరారు. ఉత్తమ ఫలితం అన్ని సబ్జెక్టులలో 80 శాతం మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుల నిమిత్తం ఐదువేల రూపాయల నగదును బహుమానంగా అందిస్తానని ఆయన వీడ్కోలు సభలో తెలిపారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించన తర్వాత విద్యార్థులకు హాల్ టికెట్లతో పాటు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. వీడ్కోలు సభలో విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పిడి విద్యాసాగర్, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శంకర్, రామకృష్ణ, నాగేశ్వరావు, రత్నకుమారి పలువురు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*బూర్గం పహాడ్, మార్చి 20, ప్రభాత వార్త:*



బూర్గం పహాడ్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాల భిషేకం చేశారు .ముందుగా రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేసిందని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షనేయమని పేర్కొన్నారు.ఈ బిల్లులో ఎస్సీలు గా ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా చేసి 15 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను జస్టిస్ షమీమ్ అత్తర్ కమిషన్ 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేసిందని, సామాజికంగా విద్యాపరంగా ఆర్థికంగా పూర్తిగా వెనకబడిన వారిలో 15 ఉపకులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్ 1 కింద 1 శాతం, మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉపకులాలకు గ్రూప్ 2 కింద 9 శాతం,గణనీ యంగా లబ్ధి పొందిన 26 ఉపకులాలకు గ్రూప్ 3 కింద 5 శాతం రిజర్వేషన్లను కల్పించిందని అన్నారు. వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చల్ల వెంకటనారాయణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, ఐ ఎన్ టి యూ సి యూత్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్,మాజీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, యువజన నాయకులు భజన ప్రసాద్, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటం వెంకట్రామి రెడ్డి, దాసరి సాంబ, చిప్పరాజు, మండల మహిళా అధ్యక్షురాలు భూక్యా సుగుణ మండల మహిళా నాయకురాలు తేజవత్ దేవి, అలివేలు,చిన్నమ్మాయి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పది పరీక్షలకు సర్వం సన్నద్ధం

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలో ఈనెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న 10 వ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చర్ల మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకటరమణ తెలియజేశారు.మండలంలో మొత్తం 308 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కానున్నారు.ఈ పరీక్షల నిర్వహణ కోసం మండలంలో రెండు చోట్ల అనగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల చర్ల మరియు జడ్ పీ హై స్కూల్ సత్యనారాయణపురం పరిక్షా కేంద్రాలలో హాజరు కానున్నారు.ఉదయం 9.30 గం నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరగనున్నాయి.ఈ కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలవుతుందని మండల విద్యాశాఖాధి కారి తెలిపారు .ఈ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఇద్దరు సీఎస్,డి వో లను,ముగ్గురు కస్టోడియన్స్ ను,24 మంది ఇన్విజిలేటర్లను,ఇద్దరు సిట్టింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేసారు. ఈ పరీక్షలను సమర్థవంతవంగా నిర్వహించుటకు గాను సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ తెలియజేశారు.

# జడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం 2024-2025 సంవత్సరం 9 వ తరగతి విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసి పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం హెచ్‌ఎం ఏ.వీ.రామా రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ .. పిల్లలు మంచి సృహతో, క్రమశిక్షణతో పరీక్షలకు హాజరు కాగలరని, పరీక్షలకు తప్పక హాల్ టికెట్, పెన్, ప్యాడ్, తీసుకొని పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు హాజరై, ముందు గా పరీక్ష పత్రాన్ని బాగా చదివి వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాసిన తరువాత రాని వాటికి కాస్త ఆలోచించి రాసిన కొంతైనా మార్కులు సాధించవచ్చని సూచించారు. పరీక్షలకు దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఆటో సదుపాయం యలమంచిలి, సీతారామయ్య ట్రస్ట్ వారు ఇచ్చిన రూ.2వేలు ఆర్థిక సహాయంతో వారి ఏర్పాటు చేయగలమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వారికి 10వ తరగతి విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రథమ స్థాయి లో మార్కులు సాధించిన వారికి బైరెడ్డి,రాము, భార్య వెంకట రమణ జ్ఞాపకార్థం రూ.2116లు ఆర్థిక సహాయం, గౌరారపు, గౌరమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు నరసింహారావు రూ.2వేలు ఆర్థిక సహాయం, స్కూల్ టీచర్ శాస్త్రి రూ.1000లు ప్రథమ స్థాయి మార్కులు వచ్చిన విద్యార్థికి అందజేస్తామని సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొత్తూరి, సీతారామారావు, షైక్, హుస్సేన్ అహ్మద్, మొసలి, రాంబాబు, బైరెడ్డి, సతీష్, కర్రి, రవీంద్ర కుమార్, వేణు, సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.



# గత బడ్జెట్లకు భిన్నంగా రాష్ట్ర బడ్జెట్

**- ముందస్తు వ్యూహంతో బడ్జెట్ తగ్గుదల**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం, మార్చి 19 – ప్రభాతవార్త:**



గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్కు భిన్నంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని, గతంలో అంకెల గారడీ స్పష్టంగా కనిపించగా ప్రస్తుత బడ్జెట్ వాస్తవానికి దగ్గరలో ఉందని, గత బడ్జెట్ కంటే 14,505 కోట్లు తగ్గుదలతో బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇందుకు నిదర్శనమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముందస్తు వ్యూహంలో భాగమేనన్నారు. ఆరు గ్యారంటీలకోసం 56వేశా కోట్లు కేటాయించడం ఆహ్వానించదగిందే అయినప్పటికీ ఆచరణ అనుమానమేనన్నారు. వ్యవసా రంగానికి బడ్జెట్ పెంచి సాగునీటి ప్రాజెట్లులకు కేవలం రూ.23వేళా కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. విద్య, వైద్య రంగాలకు, సంక్షేమ రంగానికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రము రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోందని, అప్పులు తెస్తేనే రాష్ట్ర నడిచే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని, ఐతే వీరికి కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన బడ్జెట్లోని ప్రతి పైసా పూర్తి స్థాయిలో ఖర్చుచేస్తేనే ప్రజలు హర్షిస్తారాన్ని అన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**రుద్రంపూర్, మార్చి 19 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను రక్షణతో సాధించడంలో తమ వంతు సహాయం అందిస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, ఉమాఇన్ పాల్గొన్నారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సంద్రి.శ్రీనివాస్ పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, డీజీఎం(పర్సనల్) బి. శివకేశవరావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం (ఈ ఎం) జేవిఆర్ సి.హెచ్.పి కే.సోమశేఖర రావు, డిజిఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ జేవిఆర్ ఓసి డి.శ్రీనివాస రావు, మెడికల్ సూపర్డెంట్ ఎం. పరశురాములు, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, సీనియర్ పిఓలు మజ్జి మురళి, విజయ సందీప్, ఏరియా స్టోర్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.నిఖిల్ పాల్గొన్నారు.

# సునీత విలియమ్స్ జీవితం స్ఫూర్తిదాయకం: ఎస్సై రవి

**జూలూరుపాడు, మార్చి 19 – ప్రభాతవార్త:**

కొన్ని నెలలుగా ప్రపంచమంతా ఎదురుచూస్తున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ పరిశోధన యాత్రను విజయవంతంగా ముగించుకొని తొమ్మిది నెలల తర్వాత భూమి మీదికి చేరుకున్న సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సీనియర్స్ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా కాల్చి జయహో సునీత విలియమ్స్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై బాదావత్ రవి మాట్లాడుతూ... ఒక్కరోజు ఇంట్లో నుండి బయటకు వెళ్లకపోతేనే విసుగు చెందుతుందని అలాంటి సమయంలో భూమి మీదికి చేరుతామా లేదో తెలియని స్థితిలో ఏకంగా తొమ్మిది నెలలు రోదసిలో గడపటం మామూలు విషయం కాదన్నారు సునీత విలియన్స్ జీవితం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు సైన్స్ పట్ల ఆసక్తి కల్పించేందుకు ఆమె రోదసి అనుభవాలను పాఠ్యాంశంగా విద్యార్థులకు అందిస్తే బాగుంటుందన్నారు. సురక్షితంగా భూమి మీదికి చేరుకున్న వ్యోమగామి సునీత విలియంకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సీనియర్స్ అధ్యక్షులు ఎస్ కే జానీ, ప్రధాన కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు తంబళ్ల పుల్లారావు, సహాయ కార్యదర్శి ఉసికెల రమేష్, కోశాధికారి షేక్ బుడన్ పాషా , గౌరవ అధ్యక్షులు సబ్బతి శివమూర్తి, గౌరవ సలహాదారులు, పెండ్యాల విజయభాస్కర్, కొలిపాక చంద్రశేఖర్,నల్లగట్ల దిలీప్ కుమార్, కాశీమళ్ళ సురేష్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దయానంద్ , వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ ఎన్నికల కోలాహలం

**కొత్తగూడెం లీగల్, మార్చి 19 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ అసోసియేషన్ లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. మార్చి 17 నుండి 20 మార్చి వరకు నామినేషన్ల ఘట్టంలో 34 మంది సభ్యులు వివిధ పోస్టులకు నామినేషన్ దాఖలు చేశారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ, ట్రెజరర్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ, మహిళా రిప్రజెంటేటివ్ ల పోస్టులు భర్తీ కానున్నాయి. నేటి వరకు 34 సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 22న విత్ డ్రాస్ అదేరోజు నాలుగు గంటలకు, ఫైనల్ లిస్టు ఐదు గంటలకు బార్ నోటీసు బోర్డుపై పెడతారు. ఈనెల 27న సభ్యుల భవితవ్యం తేలనున్నది. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పలువెల గణేష్ బాబు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్స్ ఎర్రపాటి కృష్ణ మరియు పాల రాజశేఖర్లు గా నిర్వహిస్తారని పలివెల గణేష్ బాబు తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# యువజన కమీషన్‌ను ఏర్పాటు హామీని ప్రకటించకపోవడం బాధాకరం

**- ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్ పాషా**

**జూలూరుపాడు, మార్చి 19 – ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం తరపున నేడు అసెంబ్లీలో ఆర్థిక శాఖమంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువజన రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం యువజన కమీషన్ ను ఏర్పాటు హామీని ప్రకటించకపోవడం బాధాకరమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల, కార్యదర్శి చాంద్ పాషా ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. పేరుకు మాత్రమే జాబ్ క్యాలెండరు ప్రకటించిందని వారు విమర్శించారు. యూత్ డిక్లరేషన్లో జాబ్ క్యాలెండర్తోపాటు నిరుద్యోగ భృతి రూ. నాలుగు వేలు ఇస్తామని ప్రకటించిందని, విద్య, ఉపాధి కల్పనకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు.యూత్ కమిషను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ కమీషన్ కు 1000కోట్ల గ్రాంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి రంగానికి కేవలం 900 కోట్ల నిధులు కేటాయించడం సరికాదన్నారు.నిరుద్యోగ యువత ఇటువంటి ఒక నిస్సహాయ స్థితిలో ఉండగా, ప్రభుత్వం అధికారం చేపట్టి వారికి భవిష్యత్తుపై తిరిగి ఆశను రగిల్చిందని భట్టి చెప్పారని, కానీ వాస్తవ అమలులో చాలా తేడాలున్నాయన్నారు. అంకెల గారడీతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నిరుద్యోగులపై బీఆర్ఎస్ తరహాలోనే నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని మానుకోవాలని లేదంటే యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# పదోన్నతి పొందిన అధికారికి సన్మానం



**రుద్రంపూర్, మార్చి 19 – ప్రభాతవార్త:**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జికేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీరమేష్ డీజీఎమ్ నుండి ఏజీఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయకుమార్ బ్రాంచ్ సెక్రెటరీ రాజ్ కుమార్, గురుమూర్తి పాల్గొన్నారు.

## పాల్వంచ సొసైటీ గోడౌన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**- కలెక్టర్‌ను కలిసిన కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ టౌన్, మార్చి 19 – ప్రభాతవార్త:



పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ వివిధ గోడౌన్ ల నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ను కోరారు. బుధవారం పాల్వంచలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాల్వంచ సొసైటీ పాలకవర్గం సభ్యులు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా సబ్సిడీపై విత్తనాలు, ఎంఆర్పీ ధరలకు విత్తనాలు పంపిణి చేస్తున్నామన్నారు. 6 ధ్యాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. వీటికి సరైన గోడౌన్ సదుపాయం లేదన్నారు. ప్రభుత్వం స్థలం ఏర్పాటు చేసినట్లయితే ఎరువులకు విత్తనాల గోడౌన్, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు గోడౌన్ నిర్మించుకుంటామని, దానికి సరిపడా స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కొత్వాల కోరారు. జిల్లా కలెక్టర్ ను సత్కరించిన కొత్వాల, సొసైటీ పాలకవర్గం ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ జు పాటిల్ ను కొత్వాల తోపాటు సొసైటీ పాలకవర్గం సభ్యులు శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుగ్గామ్ రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, దినివీ బి లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం



పాల్వంచ టౌన్, మార్చి 19 – ప్రభాతవార్త:

రైతులకు చేదోడువాదోడుగా వుంటూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సొసైటీ ద్వారా రైతులకు రుణాల పంపిణి, సబ్సిడీపై విత్తనాల పంపిణి, లీళిశి ధరలకే ఎరువుల పంపిణి, ప్రభుత్వ మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నదని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, దినివీ బి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే బడ్జెట్ పేదలకు ఒరిగిందేమీ లేదు...

పాల్వంచ టౌన్, మార్చి 19 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేదలకు ఒరిగింది ఏమీ లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 304965 కోట్లు కేటాయిస్తే దీంట్లో రైతులకు విద్యకు ఉపాధికి వైద్యానికి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని ఇది పేదలకు ఉపయోగపడేది కాదని వారన్నారు. ఏజెన్సీ పోడు భూములకు ఉపయోగపడే సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా వర్క్ పెండింగ్ లోనే ఉందని దానికి పూర్తిగా అవడానికి బడ్జెట్ కేటాయించలేదని కార్మిక పారిశ్రామిక రంగంగా పేర్కొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి మొండి చేయి చూపించారని వారిదేవ చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదని దీనితో పేదలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న మహిళలకు తక్కువ బడ్జెట్ కేటాయించడం వారి అభివృద్ధిలో నుంచి వెనక్కి నెట్టడమేనని వారన్నారు. రోడ్లు భవనాల పేరుతో కేటాయించిన నిధులు సరిపోవని వారన్నారు. ఈ బడ్జెట్ లోని రోలపాడు రిజర్వాయర్ ప్రాజెక్టు తుమ్మలచెరువు రిజర్వాయర్ సీతారాం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రత్యేక నిధులని కేటాయించాల్సి ఉండగా కేటాయించలేకపోయారని వారు అన్నారు. ఈరోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదవారికి ఉపయోగపడేది కాదని ఇది ఇంకా అభివృద్ధి కొంటెకు ఉపయోగపడేది అని వారన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు

పాల్వంచ టౌన్, మార్చి 19 – ప్రభాతవార్త:



పాల్వంచ మండలం శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి గుడి) ఆలయ కమిటీ చైర్మన్ గా బాలినేని నాగేశ్వర రావు, కమిటీ సభ్యులుగా చీకటి కార్తీక్, సందుపట్ల రమ్యారెడ్డి తో పాటుగా పలువురిని నియమిస్తు దేవాదయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తమకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి లకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చే తెలంగాణా రాష్ట్ర బడ్జెట్

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, మార్చి 19 – ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కొత్వాల స్పందిస్తూ తెలంగాణా రాష్ట్రంలో గట్టు ఆర్థిక పరిస్థితులు వున్నప్పటికీ, వాటిని అధికమించే విధంగా 3,04,965 కోట్ల ప్రణాళికతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు లబ్ది చేకూరేలా ప్రవేశపెట్టారని కొత్వాల అన్నారు. వ్యవసాయ రంగానికి, రైతు భరోసాకు, నీటిపారుదల శాఖలకు పెద్దపీట వేసి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధిని తెలిపింది అని కొత్వాల తెలిపారు.




## ఆరోగ్య సేవలు అద్భుతం : ఎన్.క్యూ ఏ.ఎస్

అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త :



మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జాతీయ నాణ్యత ప్రమాణాల తనిఖీ బృందం డాక్టర్ నితిన్ కుమార్, అనూష వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాస్పటల్ గురించి డాక్టర్ ప్రియాంక, తన్మయి, శుభాష్ జాతీయ నాణ్యత ప్రమాణాలు తనిఖీ జిల్లా సభ్యులు శృతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహార జాగ్రత్తలు కుటుంబ నియంత్రణ పద్ధతులు యుక్త వయస్సులో వున్న పిల్లలు తీసుకోవలసిన ఆహారం సంక్రమిత వ్యాధులు రక్త పరీక్షలు వాటి నివేదికలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అదేవిధంగా రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో మండల ప్రజలకు మెరుగైన సేవలు దిస్తున్నట్లు జాతీయ నాణ్యత ప్రమాణాలు తనిఖీ బృందం గుర్తించడం జరిగింది అని పరిశీలన నెవదకను కేంద్రానికి పంపిస్తున్నట్లు జాతీయ నాణ్యత ప్రమాణాలు తనిఖీ బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎస్తేర్ రాణి, జయలక్ష్మి, ప్రకాష్ రావు, కోటేశ్వరరావు, రామదాసు, ప్రసాద్ రావు, సోనియా, ఆశావర్కర్లు బేబి, నాగమణి, అనురాధ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## వంట పాత్రలు పాఠశాలకు పంపిణీ

అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో వంట చేసేందుకు గత కొంతకాలంగా వంట పాత్రలు లేక అనేక సమస్యలు ఎదుర్కువడంతో వంట పాత్రలు సమస్య లేకుండా పోయింది. మండల పరిధిలోని 17 ప్రభుత్వ పాఠశాలకు మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్ పాఠశాల హెడ్మాస్టర్ లు సమక్షంలో మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలు అందజేసారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంట చేసేందుకు గిన్నెలు, బేసన్లు, బిందెలు అందించడం జరిగింది అని మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలు సమస్య అనేది లేకుండా పోయింది అని ఎక్కువ వంట పాత్రలు వుండటం వలన తక్కువ సమయంలో ఎక్కువ రకాల వంటకాలు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహా ప్రస్థానలకు.. మహర్దశ

**-సత్తుపల్లి ఖమ్మం లో మోడల్ వైకుంఠధామాలు**
**-సూర్యాపేట, నల్గొండ మోడల్‌గా తీసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్, కమిషనర్లకు మంత్రి తుమ్మల ఆదేశం**

**సత్తుపల్లి, మార్చి 19, ప్రభాత వా ర్త :**

సామాన్యుడు దగ్గర్నుంచి కోటీశ్వరుడు వరకు ఎవరైనా ఎంతటి వారైనా మృతి చెందాక చివరిసారిగా మహాప్రస్థానం కె వెళ్ళేది. ఇటీవల సత్తుపల్లి పట్టణానికి చెందిన మంత్రి తుమ్మల రాజకీయ సలహాదారు గాదె సత్యం మృతి చెందగా మంత్రి స్వయంగా వైకుంఠధామం కి వెళ్లడం జరిగింది. ఇట్టి వైకుంఠధామం మంచిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు కావలసిన నిధులు సమకూర్చాలని మంత్రి తుమ్మల ఆనాడు వివరించడం జరిగింది. దీనిలో భాగంగా గత రెండు రోజుల క్రితం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావుల ఆధ్వర్యంలో వైకుంఠధామాన్ని అందంగా తీర్చి దిద్దుతున్నారు. మనిషి మరణించిన తర్వాత చివరి మజిలీ మహా "ప్రస్థానం" మహా



మోడల్ వైకుంఠధామం

అద్భుతంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారుల ఆదేశించారు. బుధవారం హైదరాబాదులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైకుంఠధామాల నిర్మాణాలపై సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం సత్తుపల్లిలల్లో మోడల్ వైకుంఠ దామాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అగస్త్య, సత్తుపల్లి కమిషనర్ నరసింహను ఆదేశించారు. మనిషి పుట్టుకతో పాటు చివరి మజిలీ సైతం సక్రమంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తలంచిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం సత్తుపల్లి కేంద్రాలలో వైకుంఠధామాలను అద్భుతంగా నిర్మాణం చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలపాలన్నారు. ఈ



వైకుంఠధామని శుభ్రం చేయించిన కాంగ్రెస్ నేతలు

మేరకు కన్సల్టెన్సీ కంపెనీ ప్రతినిధులు మోడల్ వైకుంఠధామాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వాటిని పరిశీలించిన మంత్రి తుమ్మల సూర్యపేట నల్గొండలో వైకుంఠధామాలను మోడల్గా తీసుకొని ఆ ప్రకారం నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య లేకుండా భూ కేటాయింపు, నిధులు విడుదల చేసేలా కలెక్టర్ ను ఆదేశించారు. మోడల్ వైకుంఠధామాలతో అన్ని మతాలకు సమ ప్రాధాన్యంతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైకుంఠధామాలలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా అత్యాధునిక హంగులతో భూలోక స్వర్గాలను తలపించేలా నిర్మాణం చేపట్టాలన్నారు. అందంగా రూపుదిద్దాలని మంత్రి తుమ్మల కన్సల్టెన్సీలను ఆదేశించారు.

# ఓటర్ల సవరణ జాబితా వివిధ సర్టిఫికెట్ల జారీ జాప్యం చేయొద్దు

**-ఐటీడీఏ పీవో రాహుల్**

**బూర్గం పహాడ్ ,మార్చి 20, ప్రభాతవార్త:**

ఓటర్ల సవరణ జాబితా, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు, యువతీ యువకులకు వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ విషయంలో జాప్యం లేకుండా సకాలంలో అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ లోని తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియను ఆయన పరిశీలించి, ఓటర్ సవరణ జాబితా రివిజన్ ఏవిధంగా జరుగుతున్నదని తాసిల్దార్ ముజాహిద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ సవరణ రివిజన్ నేడు చివరి రోజు ఉన్నందున 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా నూతనంగా ఓటు హక్కు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని, ఫార్మ్ 7 ద్వారా తొలగించాలని, అభ్యంతరాలపై దరఖాస్తులు చేసుకోవచ్చని, ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓటు తరలింపు ప్రక్రియ చేపట్టాలని, ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్ మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు చేసుకోవచ్చని ఓటర్లకు సిబ్బంది తెలియజేయాలని ఆయన అన్నారు. అలాగే నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశపెట్టినందున తప్పనిసరిగా కులం సర్టిఫికెట్లు, ఆదాయం సర్టిఫికెట్లు, నివాసం ఇతర సర్టిఫికెట్లు అవసరం ఉంటుందని, ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే జాప్యం చేయకుండా సకాలంలో అందించాలని అన్నారు. తాసిల్దార్ ముజాహిద్ పిఓ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు. మండలంలో ఇసుక రీచ్ లు ఉన్న ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక కొరత ఉన్నదని. అక్రమ రవాణా జరగకుండా తమ సిబ్బందిని ఇసుక ర్యాంపు ల వద్ద 24 గంటలు కాపలా ఉంచడం జరుగుతుందని, తమ సిబ్బందిలో కొంతమందిని ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద ఉండాల్సి వస్తుందని అన్నారు. సర్టిఫికెట్లు విషయంలో జాప్యం లేకుండా పూర్తి చేయటానికి కృషి చేస్తున్నామన్నారు. నిర్ణీత సమయానికి ఓటర్లు సవరణ ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు మరియు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# శ్రీరామనవమికు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు

**-ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్‌ల ఏర్పాటు**
**-ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి అయిపోయాయి**
**-భక్తులు కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం**
**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



వచ్చే నెల 6,7 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్ళు, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల



సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కళ్యాణానికి మరియు పట్టాభిషేకం మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణం ఏర్పాట్ల కొరకు మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా కళ్యాణ మండపంలోని భక్తులకు మరియు కళ్యాణ మండపం బయట ఉండే భక్తులకు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పాలి హౌస్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, అలాగే గోదావరి కరకట్ట పక్కన తక్కువ ఖర్చుతో భక్తులు బస చేయడానికి క్యాంప్ సైడ్ హౌస్ లు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి అయిపోయాయని, కళ్యాణ మండపంలో జరగవలసిన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగిందని, అధికారులు వారికి అప్పగించిన పనుల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు భద్రాచలం రాగానే వారికి కళ్యాణమండపానికి నేరుగా వెళ్లడానికి ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందరికీ అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు భక్తులు కూడా అధికారులకు సహకరించి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి తిరిగి మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. అనంతరం భక్తుల కొరకు పెర్మనెంట్ గా, తాత్కాలికంగా నిర్మాణం చేపడుతున్న టాయిలెట్లు, వాష్ రూమ్ లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ శాఖ డి ఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం డి ఈ రవీందర్,తాసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రిని సరఫరా చేసేందుకు టెండర్‌దారుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటీడీఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని గిరిజన సంక్షేమ క్రీడ పాఠశాలలకు కావలసిన క్రీడా దుస్తులు (టీ షర్ట్, షార్ట్ మరియు ట్రాక్ షూట్) సరఫరా నిమిత్తం సీల్డ్ షార్ట్ టెండర్లు కోరుతున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి షార్ట్ టెండర్ నందు పాన్ కార్డు, టిన్ కార్డు నంబర్లు, బ్యాంక్ ఖాతా కలిగిన వారు టెండర్ లో పాల్గొనవచ్చునని ఆయన అన్నారు.కావున ఆసక్తిగల టెండర్ దారులు ఉపసంచాలకులు (గి.సం.) శాఖ ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నుండి తేదీ 20.03.2025 నుండి 24.03.2025, మధ్యాహ్నం 12 గంటల వరకు(అన్ని పని దినములలో మరియు సెలవు రోజులలో) షార్ట్ టెండర్ షెడ్యూల్స్ పొందవచ్చునని, టెండర్ షెడ్యూల్ ధర రూ.1000లు ఉప సంచాలకులు (గి. సం.) శాఖ ఐటీడీఏ భద్రాచలం పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించి పొందవచ్చునని, ధరావత్ సొమ్ము రూ.లక్ష డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో షార్ట్ టెండర్ షెడ్యూల్‌తో పాటుగా టెండర్ బాక్స్ నందు సమర్పించాలని ఆయన అన్నారు. పూర్తి చేసిన షార్ట్ టెండర్ షెడ్యూల్ ఆఖరి తేదీ 24.03.2025 మధ్యాహ్నం 1:00 గంట లోపు ఉపసంచాలకులు, (గి. సం.) శాఖ, ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం టెండర్ బాక్స్ నందు సమర్పించాలని, తేదీ 24.03.2025 సాయంత్రం 3:00 గంటలకు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం సమావేశ మందిరంలో హాజరైన టెండర్లదారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోబడునని, టెండర్ దారులు శాంపిల్స్ తీసుకొని రావాలని, సెలవు దినములలో కూడా ఆఫీసు తెరిచి ఉంచబడునని, కావలసినవారు దరఖాస్తులను పొందవచ్చునని ఆయన అన్నారు.

# పర్ణశాలలో వేలంపాటలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద గోదావరిలో బోటు షికారు, వాహన పార్కింగ్ రుసుముల వసూళ్ళు, మరియు మరుగుదొడ్ల నిర్వహణ కోసం ఈ నెల 22వ తేదీన వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు పర్ణశాల గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి, దుమ్ముగూడెం ఎంపీడీవో బీ.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 -2026 సంవత్సరానికి గాను బోటు షికారు, వాహన పార్కింగ్, మరుగుదొడ్ల నిర్వహణ కోసం పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ నెల 22 ఉదయం 10 గంటలకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల వారు ఈ వేలంపాటలో పాల్గొనాలని, వేలంపాటలో పాల్గొనే వారు ఎస్టీ కులానికి చెంది, ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్ పొంది ఉండాలని, గ్రామపంచాయతీకు ఎటువంటి బాకీ ఉండకూడదని, రూ.5లక్షలు గ్రామపంచాయతీ కార్యదర్శి నుంచి సాల్వెన్సీ సర్టిఫికేట్ పొంది ఉండాలని, వేలంపాట నిర్వహణకు ముందు ధరఖాస్తు డిపాజిట్‌ను గ్రామపంచాయతీకు చెల్లించాలని, పాటదారుడు పాట అయిన మూడు రోజుల్లో పాట మొత్తంలో రూ.80 శాతం చెల్లించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో భాగస్వామ్యం కావాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**స్వాతంత్య్ర సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం**

**మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారత్‌వికసిత్ భారత్**

**యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



**ఖమ్మం, మార్చి 19, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్రం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతంత్రం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్య్ర సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు.మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షి ంచడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు.దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూంలలో మండల జర్నలిస్టులకు ప్రాధాన్యం

**టీడబ్ల్యూజేఎఫ్ వినతితో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ**

**ఇండ్ల స్థలాలు లేని చోట డబల్ బెడ్రూంలు ఇచ్చేందుకు కృషి**

**నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్**

**కలెక్టరేట్ మీసేవ కేంద్రం ద్వారా అప్లికేషన్స్**

**అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం మార్చి 19, ప్రభాతవార్త** జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్మించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను ఆయా మండలాల్లోని జర్నలిస్టులకు కేటాయించాల్సిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. బుధవారం కలెక్టర్ ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరు కూడా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు. మండలాల్లో ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని కేటాయించాలని,లేనిపక్షంలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంలను జర్నలిస్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్ టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి మేరకు గురువారం నుంచి జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్ లో బుధవారం తనను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఐడీవోసీ (కలెక్టరేట్) మీసేవ కేంద్రం ద్వారా జర్నలిస్టులు గురు, శుక్ర, శనివారాల్లో అప్లికేషన్ చేసుకుంటే వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి రేషన్ కార్డు ఇచ్చేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఆన్ లైన్ అయిన వెంటనే తహశీల్దారు, డీఎస్ వో జాప్యం లేకుండా అప్రూవ్ చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి అప్లికేషన్ చేయాల్సిన అవసరం లేదని సూచించారు. మీ సేవ కేంద్రాల అక్ నాలెడ్జ్మెంట్ తీసుకు వస్తే వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేర్పులు, మార్పుల వంటివి ఉంటే కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని సంబంధిత చర్యలనూ వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, సీవీఆర్ శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, మధుసూదన్, పీటీఐ నాగేశ్వరరావు, ఉపేందర్, అర్షద్, కిరణ్, గణేష్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## వేసవిలో పక్షుల కోసం ప్రత్యేక చర్యలు

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 19 ప్రభాతవార్త**



వేసవి కాలంలో పక్షులకు నీటి కొరత కలగకుండా చూడటానికి ఖమ్మం నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యల్లో భాగంగా, నగరంలోని అన్ని పార్కులు, ఉద్యానవనాల్లో ప్రత్యేకంగా నీటి పాత్రలను ఏర్పాటు చేసి వాటిలో నీరు ఉంచే ఏర్పాట్లు చేయబడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుండగా, నగర ప్రజలందరూ సహకరించాలని మరియు పక్షులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలని మనవి చేస్తున్నాం.

## సంక్షేమానికి కేటాయింపులు తగ్గడం శోచనీయం

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 19 ప్రభాతవార్త**



సంక్షేమ రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గడం శోచనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. బడ్జెట్పై జిల్లా ప్రజలు అనేక ఆశలు పెంచుకున్నారని ఆశలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరగ లేదని ఆయన తెలిపారు. బడ్జెట్పై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన సురేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఈ బడ్జెట్ దోహదం చేసే దిశగా లేదన్నారు. గత బడ్జెట్తో పోల్చినప్పుడు వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెరిగినా రైతు భరోసాకే సగం బడ్జెట్ సరిపోతుందని గ్రామ పంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వేళ పంచాయతీరాజ్ శాఖకు నిధుల కేటాయింపు తగ్గించడం శోచనీయమన్నారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన బడ్జెట్ను చూస్తే సీతారామ ప్రాజెక్టు నిర్మాణం మరి కొంత కాలం జాప్యం జరిగే అవకాశం కనిపిస్తుందన్నారు. బడ్జెట్లో అంకెల గారడీ లేకపోయినా వాస్తవ కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవన్నారు. వ్యవసాయ, వైద్య, విద్య, సంక్షేమ రంగాలకు కేటాయింపులపై కమ్యూనిస్టు పార్టీ అసంతృప్తి వ్యక్తం చేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికీ గత బడ్జెట్తో పోల్చినప్పుడు ఫర్వాలేదనిపించినా ప్రజల ఆశలు ప్రతిఫలించే అవకాశం కనిపించడం లేదని సురేష్ అభిప్రాయపడ్డారు.

## మహా అన్నదాన కార్యక్రమం

**ఖమ్మం కల్చరల్ మార్చి 19 ప్రభాతవార్త**



ఖమ్మం సారధినగర్ శ్రీ సాయి జ్ఞాన మందిరం 25వ వార్షికోత్సవము సందర్భముగా బాబా వారికీ ప్రత్యేక పూజాలు, కాకడ హారతి, పంచామృతా భిషేకము అనంతరం అలంకరణ, సాయి ఏకనామ సంకీర్తన, సహస్ర నామార్చన, మధ్యాహ్న హారతి అనంతరం 48వ డివిజన్ పట్టణ కార్యవర్గ సభ్యులు అల్లె సాయి కిరణ్ రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజడ్ల సత్యనారాయణ, కార్పొరేటర్ కన్నెం లక్ష్మీ ప్రసన్న, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, మాజీ వైస్ చైర్మన్ కంకిపాడు శ్రీనివాస్, బాణా లక్ష్మణ్, మేచినేని రామకృష్ణ, శ్రీనివాస్ నాయక్, జహీర్, శివ , సారంగపాణి , బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# దళితుల అభ్యున్నతికి పెద్దపీట

**- మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**

**- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19 ః



ఇచ్చినమాట కాంగ్రెస్‌ప్రభుత్వం నిలబెట్టుకుందని, దళితుల అభ్యున్నతికి రేవంత్‌సర్కార్ పెద్దపీట వేస్తుందని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కలు ప్రియతమ కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ కలను సాకారం చేస్తూ బడుగుబలహీనవర్గాలకు అత్యధికప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించి ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులను చట్టసభల్లో అమోదించడంతో కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయాన్ని సాధ్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, ఐతనబోయిన సతీష్, కూరపాటి సౌజన్య, కటుకూరి శ్రీను, పొడుతూరి రవి, నానాజీ, గద్దల ఆదిలక్ష్మి, పోలమూరి రాజు, టీవీ సుబ్బారెడ్డి, గాండ్ల సురేష్, గోరంట్ల కనకయ్య, పాల్వంచ రాములు, తాటి భిక్షం, మధుకుమార్, చింతల కృష్ణ, పెనుగొండ సాంబశివరావు, సీతయ్య, సాంబ, శ్యామల, సుజాత, మాధురి, దేవీ, కృష్ణవేణి, దినేష్, ముసలిశ్రీను, షబాణ, నాగేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌కు బిసిలు రుణపడి ఉంటారు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం**

**- బిసి రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

పినపాక ప్రభాతవార్త, మార్చి 19:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా ఉద్యోగాలలో,స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం కోట కేటాయించడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షులు పొడేం వీరయ్య, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కార్యకర్తలతో కలిసి బుధవారం పార్టీ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు.అనంతరం మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథ మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా బీసీలకు 42 రిజర్వేషన్లు పెంచిన కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రంలోని బిసి సమాజం ఎప్పుడూ రుణపడి ఉంటుందని, బిసిల ఆత్మగౌరవన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసిలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ బిసిలను పావులుగా వాడుకున్నదే తప్ప,వారి సంక్షేమానికి అభివృద్ధికి సహకరించలేదని విమర్శించారు. రాబోయే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రాజకీయంగా లబ్ధి చేకూరుతుందని , తద్వారా బిసి సాధికారత సాధిస్తామని అయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యువ వికాసం పథకాలతో దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగించారన్నారు. అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివని,మరో పాతికెళ్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం**

**- మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

కరకగూడెం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం చేసుకున్న సందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాథ్యంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. ఈ బిల్లులో ఎస్సీలుగా ఉన్న 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా చేసి 15శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.తెలంగాణ ఎస్సీ ప్రజలకు ఇంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,అదేవిధంగా క్యాబినెట్ మంత్రులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుండి పది పరీక్షలు

**- హాజరు కానున్న 901 మంది విద్యార్థులు**

**- ఎంఈవో స్వర్ణజ్యోతి**

మణుగూరు, ప్రభాతవార్త,మార్చి19ః



ఈ నెల 21 నుంచి 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి సిద్ధం చేసుకున్నారు. మణుగూరు మండల కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాల్లో 901 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మణుగూరు కో-ఎద్యూకేషన్ హైస్కూల్, ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్, సింగరేణి హైస్కూల్, శ్రీ సత్యభాస్కర్ హైస్కూల్, శ్రీచైతన్య హైస్కూళ్లలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 70 మంది సిబ్బంది పరీక్షలు పర్యవేక్షించనునన్నారు. ప్రతి కేంద్రంలో సీఎస్, డీవోతోపాటు ఇన్విజిలెటర్లు, క్లర్క్, అంటెండర్లు ఉంటారు. విద్యార్థులకు ఉదయం9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు 8:30 గంటలకు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వసతులను పరిశీలించినట్లు బుధవారం మణుగూరు మండల విద్యాశాఖ అధికారి స్వర్ణజ్యోతి తెలిపారు.




# పాఠశాల వార్షికోత్సవం

అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి 19:



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి. యోగిత వేణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ ఎమ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైనదున పాఠశాలకు సంబంధించిన భౌతిక వనరుల ఏర్పాటు, పిల్లల అధ్యయనం సంబంధించిన కార్యక్రమాలు అభివృద్ధి పథకంతో ముందుకు వెళుతుందని, పాఠశాల పిల్లలకి కావలసిన అన్ని సౌకర్యాలు పాఠశాలలో ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివించాల్సిందిగా ప్రధానోపాధ్యాయురాలు జి. యోగితా వేణి కోరారు. 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠశాల కార్యక్రమాలను సభాముఖంగా తెలియజేయడం జరిగినది. పాఠశాలలో 30 కార్యక్రమాలు పిల్లల యొక్క నాలెడ్జి సంబంధించిన విషయాలు చాలా బాగున్నాయని పాఠశాల విద్యార్థులు మండలస్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి విజయాలను సాధించిన పిల్లలను అభినందించడం జరిగింది. ప్రతి నెల పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో తల్లిదండ్రులు చెప్పిన సలహాలను పరిగణలోకి తీసుకొని పాఠశాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది అని,పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ప్రధానోపాధ్యాయులు పిల్లలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి , నెల్లిపాక బంజర ఉన్నత పాఠశాల ఎఫ్ఏసీ ప్రధానోపాధ్యాయులు శంకర్ ,ప్రాథమిక పాఠశాల అశ్వాపురం పి. వెంకటేశ్వరరావు, బీసీ హాస్టల్ వార్డెన్ నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# వాసవీక్లబ్ సహాయం




మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19 ః

మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో ఇటీవల విద్యుత్‌షాట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులుగా మారిని చింతలరాములు కుటుంబానికి దోసపాటి రంగారావు చారిటబుల్‌ట్రస్ట్ సహకారంతో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో రూ.5వేల విలువగల గ్యాస్‌స్టవ్, నిత్యావసరాలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, ఐపీసీ మండవ నర్సింహారావు, చిత్తలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది

## - జూపల్లి రమేష్

## - ముఖ్యమంత్రి చిత్రానికి పాలాభిషేకం

**అశ్వారావుపేట రూరల్, మార్చి 19 ప్రభాతవార్త:**

బిసిలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, రూ.3,04,965కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉందని నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబులు పేర్కొన్నారు. బడ్జెట్‌ను హర్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు బుధవారం అశ్వారావుపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కెల్లా ఇది అత్యున్నతమైన బడ్జెట్ అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి సూచికగా ఉంటూ నభూతో న భవిష్యత్‌గా ఉందని, ఇంత అత్యున్నతమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం వలన బిఆర్ఎస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సునశిత దృష్టితో పలుమార్లు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆలోచించి ఈ బడ్జెట్‌లో అతిముఖ్యమైన రంగాల వారికి మునుపెన్నడూ లేనివిధంగా షెడ్యూల్ కులాల సంక్షేమానికి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయం, నీటిపారుదల రంగాలకు,



ఎలక్ట్రిసిటీ, సాంప్రదాయ ఇతర ఇంధనాలకు తదితర అనేక రంగాలకు సమృద్ధిగా తగిన నిధులు కేటాయించడం పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఒకపక్క ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కేటాయింపులు జరపడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఈ ప్రణాళికలు అమలు ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో మరింత ఎదగడానికి సహాయపడుతుందని స్వీట్లు పంచిపెడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి సత్యనారాయణ, కూన చెన్నారావు, పసుపులేటి రామస్వామి, నాగమహేశ్వరావు, చంద్రశేఖర్, నాగబాబు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ వెంటనే చేపట్టాలి

**దమ్మపేట, మార్చి 19 ప్రభాతవార్త:**




తునికాకు సేకరణ వెంటనే చేపట్టాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. బుధవారం మాస్‌లైన్ మండల కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అటవీప్రాంతాల అంతటా తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, ప్రభుత్వమే తునికాకు వేలం పాటలు, యూనిట్ల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. తునికాకు సేకరణ సీజన్ వచ్చినప్పటికి మోడం నరికించే పనులు చేపట్టకపోవడం వలన ఆకు సేకరించడం కార్మికులకు సాధ్యం కాదని అన్నారు. ఏజెన్సీలో ప్రధాన ఆదాయవనరుగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి మోడెం కొట్టించే పనులను చేపట్టాలని అన్నారు. తద్వారా ఆదివాసీలకు, ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని కోరారు. 50 ఆకుల కట్టకు రూ.5లు ఇవ్వాలని, గత బోనస్ బకాయిలు చెల్లించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, బిడి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా నిల్వ గోదాములు నిర్మించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పందూరి వీరబాబు, కాక వెంకటేష్, తెల్లం నాగేష్, తెల్లం చిన్నరావు, సోయం నాగేష్, చెన్నారావు, కాక రాజు, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రానికి క్షీరాభిషేకం

**దమ్మపేట, మార్చి 19 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ బిల్‌ను అసెంబ్లీలో ఆమోదం పొందడం, బిసి రిజర్వేషన్‌లు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ చిత్రాలతో పాటు రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మందలపల్లి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి వెంకటరామారావు, ఆంగోతు బాలాజీ, పగడాల రాంబాబు, గట్ల సర్వేశ్వరరావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సంబురాలు

**దమ్మపేట, మార్చి 19 ప్రభాతవార్త:**



ఎస్సీ రిజర్వేషన్ బిల్ పాస్ కావడం పట్ల మండల పరిధిలోని లచ్చాపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం బాణసంచా కాల్చుతూ, స్వీట్లు పంచుతూ సంబురాలు చేశారు. ఈ సందర్భంగా దిశకమిటి సభ్యురాలు ఏసుమణి మాట్లాడుతూ బిల్ పాస్ చేయడంలో మందా కృష్ణమాదిగ కృషి ఎనలేనిదని ఈ దళిత జాతి ఉన్నంతవరకూ ఆయనను గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మందకృష్ణమాదిగ కృషిని గుర్తించి పద్మశ్రీని ఇవ్వడమే కాకుండా రిజర్వేషన్ బిల్ పాస్‌చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ బిల్‌పాస్ చేసిందని ఇలాంటి ప్రభుత్వం ఉంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పుల్లారావు, శ్రీరాముల ప్రసాద్, లచ్చిరామ్, జేమ్స్, వెంకటరమణ, కన్నారావు, రావూరి శ్రీను, రామకృష్ణ, సునీల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో తహశీల్దార్ సమీక్ష

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 19 ప్రభాతవార్త:**



నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధులతో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి, తహశీల్దార్ కృష్ణప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో 18 సంవత్సరాలు నిండి ఓటుహక్కు లేని వారిని ఓటు నమోదు చేసుకునేలా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని, అదే విధంగా మరణించిన వారివి, డబుల్‌గా నమోదైన వారి పేర్లను గుర్తించినట్లయితే ఫారం-7 దా ్వరా బూత్ స్థాయి అధికారులతో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏమైనా సవరణలు ఉంప ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, బూత్ స్థాయి రాజకీయ పార్టీల ఏజెంట్‌లను నియమించి అట్టి జాబితాను రిజిస్ట్రేషన్ అధికారి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ హుస్సేన్, హెచ్‌వి రామకృష్ణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ రిజర్వేషన్లపై హర్షం

**దమ్మపేట, ఏజెన్సీ, మార్చి 19 ప్రభాతవార్త :**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లుకు శాసనసభలో ఆమోదం తెలిపిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ముందుగా బాణాసంచా కాల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కుల సర్వే నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల సర్వే నిర్వహించి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించడం పై ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ కుమార్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎళ్లిన రాఘవరావు, మండల నాయకులు కెవి.సత్యనారాయణ, అత్తులురి వెంకట రామారావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, చినశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, గట్ల సర్వేశ్వరరావు, రాధయ్య, కృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, పర్వతనేని ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ పాఠశాలగా ఎంపీపీఎస్ జగ్గారం ఎంపిక

**దమ్మపేట రూరల్, మార్చి 19 ప్రభాతవార్త :**



మండలస్థాయి పాఠశాలల నుండి ఇటీవల నిర్వహించిన బాలమేళా కార్యక్రమంలో జిల్లా స్థాయిలో జగ్గారం ఎం.పి.పి.ఎస్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ను కనబరిచారు. అన్ని రంగాలలో ఆయా పాఠశాల విద్యార్థులు చూపిన ప్రతిభను గుర్తించి భద్రాద్రి జిల్లా కలక్టర్ జితేష్ వి పాటిల్ ఉత్తమ పాఠశాల గా ఎంపిక చేశారు. పాఠశాల నిర్వహణ ,ఎఫ్.ఎల్.ఎన్.వంటి కార్యక్రమాలలో ప్రగతి చూపడం వలన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సున్నం పుష్పకుమారిని ,సిబ్బందిని శాలువాతో సత్కరించారు. విషయం తెలుసుకున్న అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ పాఠశాల ఉపాధ్యాయబృందానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు ,మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ, తదితరులు ఉన్నారు.

# అస్తవ్యస్తంగా ఈజీఎస్ పనుల నిర్వహణ

**- సోషల్ ఆడిట్లో బయటపడిన పలు అంశాలు**

**- ఇంకుడు గుంటల బిల్లులు రాక నాలుగు సంవత్సరాలు బాధితుల గోడు**

**కారేపల్లి మార్చ్ 19 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలు గతంలో నిర్వహించిన ఈజీఎస్ పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని సోషల్ ఆడిట్ సభ్యులు అభిప్రాయపడ్డారు. మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సోషల్ ఆడిట్ సభ్యులచే ఈజీఎస్ పనుల కు సంబంధించి ప్రత్యేక గ్రామ సభ నిర్వహించగా పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ కే రవీంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన గ్రామసభలో పలు ఆసక్తికరమైన విషయాలు బహిర్గతమయ్యాయి గోవిందు తండాలో ఆశా వర్కర్ బర్మావత్ శాంతి. ఉపాధి పనులకు హాజరైనట్లు గుర్తించినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వపరంగా విధులు నిర్వహిస్తున్న వారు ఉపాధి హామీ పనాల్లో పాల్గొనకూడదని ఈ విషయాన్ని సంబంధించిన సిబ్బంది గమనించలేదని ఆ అమోంట్ను రికవరీ సిఫార్సు చేసినట్లు తెలిపారు. పనులకు సంబంధించి ఎంబి రికార్డులలో మెటీరియల్ బిల్లు చేశారు గాని లేబర్ పేమెంట్ బిల్ చేయలేదని గుర్తించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి డిఆర్పి మోనిత వివిధ పనులకు సంబంధించి జరిపిన ఆడిట్ నివేదికను చదివి వినిపించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయలేదని 14 పనులు జరిగిన నేమ్ బోర్డులు పెట్టలేదని తెలిపారు ఒక పనికి సంబంధించి 8 మంది 5 రోజులు పని చేయగా వారికి అదనంగా. పైకం చెల్లించాలని వాటికి సంబంధించి 1234 రూపాయలు రికవరీ కి ప్రతిపాదించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించగా అక్కడ టెంట్ కూడా లేదని గుర్తించినట్లు తెలిపారు.



నాలుగు సంవత్సరాల క్రితం పంచాయతీలో 9 కమ్యూనిటీ చాంబర్స్ పూర్తి చేశామని 50 ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తిచేసిన బిల్లుల చెల్లింపు జరగలేదని బట్టు నరసయ్య ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై వాటి చుట్టూ చాంబర్ ఏర్పాటు చేయాలని అప్పుడే సంబంధించి రికార్డ్ చేయడం జరుగుతుందని టెక్నికల్ అసిస్టెంట్ పార్వతి తెలిపారు. ఇకపోతే సర్వే రిజిస్టర్లు చూపించాలని ఆడిట్ బృందం అడిగితే ఆ రిజిస్టర్లు మాకు ఇవ్వలేదని డిఆర్పి తెలుపగా గతంలో పనిచేసిన కార్యదర్శికి పలుమార్లు ఫోన్ చేసినా గ్రామ పంచాయతీకి రాలేదని పంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ తెలిపారు. స్పందించిన ఎంపీ ఓ అప్పటి కార్యదర్శి నరేష్ తో ఫోన్లో మాట్లాడి తక్షణమే పంచాయతీకి హాజరుకావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల నిర్వహణ ప్రాంతాల్లో కూలీలకు అందుబాటులో ఉండే విధంగా టెంటు వేయటంతో పాటు త్రాగునీటి సౌకర్యం అన్నారు రైతులు భూముల చుట్టూ వరద కోతకు గురికాకుండా ఘట్టాలు వేసుకునే అవకాశం ఉందన్నారు. అయితే గ్రామ సభకు హాజరైన పలువురు రైతులు ఉపాధి హామీ పనులు వ్యవసాయ రంగానికి పూర్తిగా అనుసంధానం చేస్తే రైతులకు ఉపయోగపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి పరీక్షలకు పూర్తయిన ఏర్పాట్లు

**- హాజరుకానున్న 565 విద్యార్థులు**

**- మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**కారేపల్లి మార్చ్ 19 ప్రభాతవార్త :**



ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి సింగరేణి మండల వ్యాప్తంగా 565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మూడు పరీక్షా కేంద్రాల ద్వారా విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మోడల్ స్కూల్ నందు 240 మంది జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 240 కోమట్ల గూడెం జిల్లా పరిషత్ పాఠశాల యందు 160 మంది విద్యార్థులకు కేటాయించారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి గంటల వరకు జరగనున్నాయి. విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. బాజీ మల్లయ్య గూడెం 22 గేట్ కారేపల్లి 6 కోమట్ల గూడెం 11 మాణిక్యారం 13 విశ్వనాథపల్లి 10 కస్తూరిబా



విద్యాలయం 38 మోడల్ స్కూల్ 94 మేకల తండా ఆశ్రమ పాఠశాల 53 ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల 45 గేటు రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల 21 మైనార్టీ గురుకుల పాఠశాల నిర్మల హై స్కూల్ 43 జెడిఎవి మాదారం 25 ప్రతి విద్యాలయం 12 మైనార్టీ గురుకులం 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీటి సౌకర్యంతో పాటు వైద్య శిబిరం ఉంటుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

**- ఎరువులు పర్యవేక్షణ**

**- డీలర్లు స్టాక్ రిజిస్టర్‌లలో ఎరువుల నిల్వలు నమోదు చేయాలి**

**- నానో ఎరువుల వాడకం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన**

**- యాసంగి పంటల నమోదును వేగవంతం చేయాలని ఏఈఓలను ఆదేశించిన డిఏవో డి.పుల్లయ్య**

**కామేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:**

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య కామే పల్లి మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని కొమ్మినేప ల్లి, కొత్తలింగాల,బాసిత్ నగర్ కామేపల్లి , గోవింద్రాల గ్రామాల లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేష న్ సిస్టం యాప్ లో ఆయా దుకాణాలలో ఉన్న ఎరువులు యూరియా, డిఏపి ఎరువుల ను పర్యవేక్షించారు. అనంత రం డీలర్లకు పలు సూచనలు చేశారు.ఎప్పటికప్పుడు ఎరువులను స్టాక్ రిజిస్టర్ లో నమోదు



చేయాలని,స్టాక్ రిజిస్టర్లో ఉన్న ఎరువుల నిల్వాలు, గోడౌన్ లలో ఉన్న ఎరువుల నిల్వాలు, పి.ఓ.ఎస్ మిషన్లో ఉన్న స్టాక్స్ అన్నీ కూడా సమానంగా ఉండాలని కోరారు.స్టాక్ బోర్డులను కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా, నానో డిఏపి వాడకం వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు యాసంగి పంటల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధి కారి బి.తారా దేవి,వ్యవసాయ విస్తరణ అధికారులు జి.ఉష , పి.వేదిత ,బి.జగదీశ్వర్ , బి.శ్రీ కన్య,రైతులు గంగారపు నాగే శ్వరరావు,బానోతు రవి, బానో త్ లాకు, మూడు బద్రు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బీసీలకు రిజర్వేషన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయం..

**- ఆవుల రామకృష్ణ**



**కొణిజర్ల మార్చి 19 ప్రభాత వార్త :**

తెలంగాణా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందింపచేయడం చారిత్రాత్మక నిర్ణయం అని ఓబీసీ కొణిజర్ల మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో బీసీలు అత్యధికంగా ఉన్నా కూడా సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగాల్లో వెనుకబడి ఉన్నారని, అందుకు గల ప్రధాన కారణం అగ్ర వర్ణాల నాయకుల చేతుల్లో ప్రభుత్వం పెత్తనం ఉండడం తద్వారా వెనుక బడిన కులాలకు జనాభా దామాషా ప్రకారం సరైన రిజర్వేషన్లు కల్పించకపోవడం,సామజిక,రాజకీయ వెనుకబాటుకు గురి చేయడమే మూలం అని. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెనుకబడిన కులాల్లో సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ అంతరాలను తొలగించుటకొరకు ఓ చారిత్రాత్మక ముందడుగు వేసి కులగనన చేపట్టి తన ద్వారా ఆయా కులాల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించుటకు గత రెండు రోజులుగా అసెంబ్లీలో చర్చ జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసీ, అ వెను వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా ప్రవేశపెట్టి ఆమోదింప జేయడం చారిత్రాత్మక నిర్ణయం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , తదితర మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపి ఇట్టి రిజర్వేషన్ల సాధనలో దేశావ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని సాధించుటకు పోరాటం చేస్తున్న అన్ని బీసీ సంఘాల కృషితోనే నేటి రిజర్వేషన్ల ఫలాలు సాధించుకు న్నామని, ఇది బీసీల అందరి విజయమని ఉద్ఘాటించి కొనియాడారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**- స్పందించిన ఎమ్మెల్యే**

**కారేపల్లి మార్చి 19 ప్రభాతవార్త:**



కొంతమంది రైతులకు రుణమాఫీ కావలసి ఉందని గ్రామాల్లో త్రాగునీరు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు విన్నవించగా సానుకూలంగా స్పందించారని తెలిపారు .బుధవారం హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య కారేపల్లి మండలంలో కొంతమంది రైతులకు రుణమాఫీ కావలసి ఉందని, పరిశీలన చేసి ఆ రైతులకు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా మండలంలోని కొన్ని గ్రామాలలో అంతర్గత రహదారులు, తాగు, సాగు నీరు సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆయా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు అడ్డగోడ ఐలయ్య ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## క్వార్టర్స్ కౌన్సిలింగ్



*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ ఎంసీ, టీ-2 టైప్ క్వార్టర్స్‌కు క్వార్టర్ అలాట్‌మెంట్‌కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మెడికల్‌గ్రౌండ్ ద్వారా ఛౌంజ్‌అఫ్‌క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డాక్టర్ రమణయ్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మినరల్‌వాటర్ ప్లాంట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి



**- మణుగూరు మండల బీఆర్‌ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19 :*

మణుగూరు మండలంలో అస్తవ్యస్థంగా నిర్వహిస్తున్న మినరల్‌వాటర్ ప్లాంట్లపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల బీఆర్‌ఎస్‌పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మండలంలో కనీస స్టాండర్డ్స్ కూడా లేకుండా ఎలాంటి మెయిటెనెన్స్ లేకుండా మినరల్‌వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నారని, ఏళ్లతరబడి వాటర్‌డబ్బాలనే వాడుతున్నారని అన్నారు. క్రిమికీటకాలతో ఉన్న వాటర్‌క్యాన్లలోని నీరు తాగుతున్న ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని అన్నారు. అధిక జనాభా మినరల్‌వాటర్‌పైనే ఆధారపడుతున్నారని, దీనిని అదనుగా చేసుకొని ప్లాంట్ల నిర్వాహకులు అడ్డూ, అదుపూ లేకుండా, నిబంధనలు పాటించకుండా నీటిని సప్లై చేస్తున్నారన్నారు. మండలంలోని అధికారులు వాటర్‌ప్లాంట్లను పరిశీలించి తగినచర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని ఆయన కోరారు.

## పవిత్ర రమజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి...

*కొత్తగూడెం టౌన్, మార్చి 19 - ప్రభాతవార్త:*



"త్యాగాలకు భక్తికి పరమార్థం పవిత్రతకు ప్రతీక, సేవా భావానికి మత సామరస్యానికి చక్కటి నిర్వచనం రమజాన్ మాసం అని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయిమ్ ఖురేషి అన్నారు. బుధవారం జామియా మసీదు నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో హాజరైన సాబీర్ పాష గారు, నయిమ్ ఖురేషి గారు, మాట్లాడుతూ రమజాన్ నెలలో జకాత్ ఆచరించాలని ఖురాన్ బోధిస్తుందని, ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయాలి అల్లాహ్ రక్షణ కరుణ అందరు పొందాలి, కఠోరమైనఉపవాస దీక్షలో నిమగ్నమైన ముస్లిం సోదరులకు రమజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మసీదు నిర్వాహకులు అధ్యక్షులు మరియు కరీం పాషా, ఎండీ అన్వార్, జమాల్, మున్నా, ఎండీ గౌస్ గారు మత పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలి

**-మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్యప్రకాశ్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19:*




విద్యార్థులు భవిష్యత్తుకు పునాది పదవ తరగతి అని, పది పరీక్షలకు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, భయానికి తావు లేకుండా ప్రశాంతంగా హాజరు కావాలని మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నల్లగట్ల సత్యప్రకాశ్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతుల కార్యక్రమంలో భాగంగా పరీక్ష ఫ్యాడ్స్ అందజేసి మాట్లాడారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. పది విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగశ్రీ, యశోద,లయన్స్ క్లబ్ సెక్రటరీ మీరా హుస్సేన్స్, ఉపాధ్యాయులు నాగభూషణం, నరేష్, రవికుమార్, వి. కోటేశ్వరరావు, అనిల్, లెక్చరర్ కిరణ్‌కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు- ఏటూరినాగారం ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చాలి

**- మణుగూరులో బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**- బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి19:*



మణుగూరు-ఏటూరినాగారం ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చాలని, మణుగూరు మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు చేపట్టి లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వాసవీ సురక్షా బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రధాన రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, వికలాంగులుగా మారారని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం కానీ, ఆర్‌అండ్‌బీ అధికారులు కానీ పట్టించుకోవట్లేదన్నారు. ఇంత జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు చేపట్టడం లేదని, కనీసం లైట్లు కూడా పెట్టడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు బలవతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేవ్వరరావు, కుంట లక్ష్మణ్, పోశం నర్సింహారావు, నూకారపు రమేష్, తాల్లపల్లి యాదగిరిగౌడ్, అవుల నర్సింహారావు, ఎడ్ల శ్రీనివాస్, తాతా రమణ, మేకల రవి, విక్రమ్, భోశెట్టి రవి ప్రసాద్, గుర్ర సృజన్, అవుల శ్రీను, తాళ్లపల్లి రాహుల్‌గౌడ్,పెండ్యాల శ్రీధర్, బానోత్ రమేష్, జక్కం రంజిత్, మారోజు రమేష్, బోయిళ్ల రాజు, దీపక్, పూజారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన బ్రహ్మోత్సవాలు

**- హాజరైన ఉపముఖ్యమంత్రి ఓఎస్‌డి భాస్కర శర్మ**

*వేంసూర్, మార్చి 19, ప్రభాతవార్త:*



వేంసూర్ మండలం లక్ష్మీనారాయణ పురములో ఏం చేసియున్న శ్రీ సత్య అభయ ఆంజనేయస్వామి దేవస్థానం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా ముగిసాయి. మంగళ బుధవారాలు రెండు రోజులు పాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ వ్యవస్థాపకు లైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు టి భాస్కర శర్మ, టి కృష్ణమూర్తి శర్మలు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. మంగళ బుధ వారాలు రెండు రోజులు పాటు స్వామి వారి సన్నిధిలో జరిగిన ఈ బ్రహ్మోత్సవాలకు శ్రీ సత్య అభయఆంజనేయ స్వామి ఆలయాన్ని రంగురంగుల వైభవంగా ముస్తాబు చేశారు. ఉత్సవాల సందర్భంగా తొలిరోజు మంగళవారం స్వామివారికి సుప్రభాత సేవ,అభిషేకం, మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు,విగ్నేశ్వర పూజ,మండపారాధన, రాత్రి ఎనిమిది గంటలకు వల్లి దేవా సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణము అనంతరం తీర్థప్రసాదాలు ఆలయ బాధ్యులు ఏర్పాటు చేశారు. రెండవ రోజు బుధవారం ఉదయం సుప్రభాత సేవ, స్వామివారికి అభిషేకం సహస్రనామార్చన 9 గంటలకు పూర్ణాహుతి ఉదయం 9:30 గంటలకు లక్ష్మినారాయణపురం గ్రామం భక్త బృందం సే హనుమాన్ చాలీసా పారాయణం పదిన్నర గంటలకు హనుమత్ కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యక్తిగత కార్యదర్శి భాస్కర శర్మ దంపతులు, సోదరుడురాధాకృష్ణ మూర్తి దంపతులు ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంనిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు మహా అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని తిలకించటానికి స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు భాస్కర శర్మ రాధాకృష్ణమూర్తి శర్మ లు ఏర్పాట్లు చేశారు.

## కందుకూరు పాఠశాలకు పుస్తకాలు వితరణ

*వేంసూర్, మార్చి 19, ప్రభాతవార్త:*



వేంసూరు మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గొర్ల. ప్రతాప రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పాఠశాల గ్రంథాలయమునకు పదిహేను వేల రూపాయల విలువ గల పుస్తకములను వితరణగా అందించారు.మార్చి 19 ఆయన వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె శ్రీలత,అల్లుడు సతీష్ రెడ్డి (బెల్జియం నివాసులు)ఈ వితరణ చేసివున్నారు.ఈ కార్యక్రమం లో ప్రతాప రెడ్డి సతీమణి సత్యవతి,కుమారుడు శ్రీకాంత్,కోడలు ఉష పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ,భాస్కరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షణీయం



**నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదిండచం హర్షణీయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను రాష్ట్ర శాసనసభలో ఆమోదిండచం పట్ల బుధవారం నేలకొండపల్లి నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం తెలుపుతూ ఆనందోత్స వాలను వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ , గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి

శ్రీనివాసరెడ్డిల ప్లెక్సీలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ

వరంగల్ సభలో ఏఐసిసి జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ఆమోదించారని ఆయన చెప్పారు. అలాగే, ఎన్నోఏళ్ళుగా మాదిగ కులస్తులు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్నారని, అట్టి వర్గీకరణ బిల్లును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించిందని ఆయన చెప్పారు. దేశ వ్యాప్తంగా బిసి రిజర్వేషన్‌లు కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, వజ్జ రమ్య, గుండా బ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, కనమర్లపూడి రమేష్, కైలాసపు వెంకటేశ్వర్లు, మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, మోర మల్లయ్య, సామాల కోటేశ్వరరావు, అయితనబోయిన శ్రీనివాసరావు, కైలాసపు వెంకటేష్, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఆత్కూర్ గోవిందు, చిట్టెశెట్టి వెంకటేష్, అడపాల రామారావు, వాసంశెట్టి బ్రహ్మం, మార్తి కోటి

# పది పరీక్షలకు సర్వ సిద్ధం-పరీక్షలు ప్రశాంతంగా రాయాలి



**నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్న పదవ తరగతి పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు సిద్దం చేసినట్లు నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు స్దానం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామని, విద్యార్దులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల వనరుల కేం ద్రం నందు స్దానిక విలేకరులతో ఎంఇవో బి.చలపతిరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 456మంది విద్యార్దులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో 232మంది బాలికలు, 224మంది బాలురు ఉన్నారని ఆయన అన్నారు. ఉదయం గంటలు 9-30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం మండల వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని చెప్పారు. సింగారెడ్డిపాలెం లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల పరీక్షా కేంద్రంలో 170మంది విద్యారులు, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాటశాల నందు 171మంది విద్యార్దులు, చెరువుమాధారం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 115 మంది విద్యార్దులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. మూడు పరీక్షా కేంద్రాలలో 44మంది ఇన్విజిలేటర్‌లు విధులలో ఉంటారని ఆయన

చెప్పారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. విద్యార్దులు అందరికి హాల్ టిక్కెట్‌లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే పరీక్షా పత్రాలు స్దానిక పోలీసు స్టేషన్‌కు చేరినట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది కొత్తగా ఆన్సర్‌షీట్స్ 24 పేజీలతో కూడిన బుక్‌లెట్ ఇవ్వన్నుట్లు ఆయన చెప్పారు. విద్యార్దులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలని ఆయన చెప్పారు. విద్యార్దులు పరీక్షలు రాసే సమయంలో ఎటువంటి భయాంధోళనలు చెందకుండా ప్రశాంతంగా ఆన్సర్ చేస్తూ మంచి మార్కులు సాధించాలని ఆయన తెలిపారు.

# సబ్బిడీ పథకాలపై చేపల రైతులకు అవగాహన అవసరం





**కూసుమంచి, మార్చి 19 (ప్రభాతవార్త) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం బుధవారం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ శ్యాంప్రసాద్ పలు సూచనలు, సలహాలు చేశారు. ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్యకారులు హాజరైనారు. ముగింపు కార్యక్రమంలో మత్స్యకారులు శివారెడ్డి ఆక్వా ఫార్మ్స్, నల్గొండ లో వనామి రొయ్యల సాగు గురించి. వెన్న మీ రొయ్యల సాగులో అనుసరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి క్షేత్రస్థాయిలో మత్స్య రైతును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర మత్స్యశాఖ హైదరాబాదు ను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాలైన సబ్సిడీ పథకాలను గురించి తెలుసుకున్నారు. చివరిగా జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ ను మత్స్యకారులు క్షేత్రస్థాయిలో సందర్శించి జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాలైన చేపల సబ్సిడీ స్కీములను గురించి రైతులు అక్కడ ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ద్వారా సంక్షి ప్తంగా తెలుసుకున్నారు

# ఎస్ బీఐ మేనేజర్ కు రాష్ట్రస్థాయి అవార్డు

### ఉత్తమసేవలు అందించినందుకు అవార్డ్ అందజేసిన సీజీఎం



**కూసుమంచి, మార్చి 19 (ప్రభాతవార్త) :** కూసుమంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వడ్త్యా సురేందర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డ్ వరించింది. బుధవారం హైదరాబాద్ లోని సీజీఎం కార్యాయలంలో ఆయనకు సీజీఎం అవార్డ్ అందజేసినట్లు సురేందర్ తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో ఉత్తమ సేవలు అందించినవారికి ఈ అవార్డ్ అందజేస్తారని ఆయన తెలిపారు. సురేందర్ కూసుమంచి మండలంలోని లోక్యాతండా గ్రామవాసి కావడంతో మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. లోక్యాతండాకు చెందిన సురేందర్ రెండున్నర సంత్సరాల కిందట కూసుమంచిలో ఎస్బీఐ మేనేజర్ గా బదిలీపై వచ్చారు. ఉత్తమ బ్యాకింగ్ సేవలతో పాటు, ఎక్సెలెంట్ పెర్ఫామెన్స్ కింద మేనేజర్గా గుర్తింపు రావటం పట్ల సిబ్బంది, వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## స్వరాజ్యం ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



**నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:** వీర తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ పిలువు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు మండల ఐద్వా కమిటి ఆధ్వర్యంలో అమరజీవి మల్లు స్వరాజ్యం మూడవ

వర్దంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మల్లు స్వరాజ్యం చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, హక్కుల కోసం మల్లు స్వరాజ్యం నిరంతరం పోరాటాలు నిర్వహించి నేటి తరానికి ఆదర్శంగా నిల్చారని ఆమె చెప్పారు. రానున్న కాలంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉదృతం చేయడం ద్వారానే మల్లు స్వరాజ్యంకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు బలుసు ప్రమీల, ఎడవల్లి సైదమ్మ, కొప్పుల జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం

**నేలకొండపల్లి, మార్చి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిండచం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నేలకొండపల్లి నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్దాపకుడు మంద కృష్ణమాదిగ చిత్రపటంకు ఎమ్మార్పీ ఎస్ నాయకులు పాలాభిషేకం చేసారు. సుధీర్ఘకాలం పాటు ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ పోరాటం ఫలించినందుకు వారు ఆనందోత్స వాలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పగిడికత్తుల వీదయ్య, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, మాదాసు వెంకన్న, శ్రీను, ముక్కంటి పాల్గొన్నారు.

## నీటి గుంతలపై రైతులుఆసక్తి కనబర్చాలి



**కూసుమంచి, మార్చి 19 (ప్రభాతవార్త) :** వేసవి కాలంలో భూగర్భజలాలు అడుగంటుతున్న నేపథ్యంలో రైతులు తమ వ్యవసాయభూములలో నీటి గుంతలను త్వవ్వించుకుని భూగర్భ జలాలు పెంచేందుకు దోహదపడాలని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. బుధవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రైతుల భూములలో విస్తీర్ణంతో సంబంధంలేకుండా ఈజీఎస్ ద్వారా నీటి గుంటలను త్వవ్వించేందుకు నిర్ణయించారని, రైతులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ భూమిలో వాలు ఉన్న ప్రదేశంలో భూమిని చూపించినట్లైతే రైతులకు ఎటువంటి ఖర్చు లేకుంగా వారు కోరిన పరిమాణంలో తవ్వించి ఇస్తారని, తద్వారా వర్షపు నీటిని నిల్వ ఉంచుకోవచ్చని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు ఆయా గ్రామాల పరిధిలోని ఏఈవోలను కానీ మండల ఏవో కార్యాలయంలో కానీ సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఆయిల్ ఫాం

# బాలల సదనం ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం విద్యా విభాగం , ప్రభాత వార్త: మన పిల్లలకు స్వంత ఇంటిని ఆధునీకరణ చేస్తున్నామనే మంచి మనస్సుతో అధికారులు నాణ్యతతో పనులు పూర్తి చేసి బాలల సదనం సుందరీకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాలు, గ్రీనరీ, వాల్ పెయింట్, అదనపు వసతుల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. బాలల సదనంలోని స్థలంలో ఉన్న పగిలిన బండలను తొలగించి భూమి చదును చేయాలని, అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, సీసా గేమ్స్, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలు ఆడుకునే సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం



చేయాలని అధికారులను ఆదేశించారు.బాలల సదనంలో మెక్కలను నాటి గ్రీనరీ పెంపొందించాలని, ఉన్న పెద్ద చెట్లను అలాగే వుంచి వాటితో మంచి నీడ ఉన్నందున చిన్న, చిన్న ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పిల్లల బట్టలను ఆర వేసేందుకు లెటెస్ట్ యాంగర్స్ లైన్, ఓపెన్ సిమెంట్ బల్లలను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమత్తు పనులు చేపట్టాలని, మెదటి అంతస్తు మెట్లకు ఇరువైపులా పటిష్టమైన రైడింగ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. భవనం రూమ్ లలో గోడలపై ఆకర్షణీయమైన వాల్ పెయింటింగ్స్, పిల్లలకు సంతోషం కలిగించే



బొమ్మలతో చిత్రాలు ఉండే విధంగా రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్, రఘునాధంపాలెంలో నూతనంగా నిర్మించే బాలల రక్షణ భవనం, ఓల్డ్ ఏజ్ హోం భవనాలకు అనువైన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, రఘునాధపాలెం మండల తహసీల్దార్ జి. విలసన్స్, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి ్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షుడిని కలిసిన మండల నాయకులు



తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త ఖమ్మం జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరు కోటేశ్వరరావును బుధవారం తల్లాడ మండల నాయకులు మండల బిజెపి ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు, సుదర్శన్ మిశ్రా, గాదె కృష్ణారావు, దార్ల శంకర్ గౌడ్, పెరిక కిరణ్‌కుమార్, చల్లా నరేష్, సమ్మెట రాంబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి, భట్టి, రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం



తల్లాడ, మార్చి 19, ప్రభాతవార్త బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ఆమెదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భయంవీడి పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం విద్యా విభాగం , ప్రభాత వార్త: ఒదోళన చెందకుండ, భయం వీడి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 10వ తరగతి పరీక్షలను సులువుగా రాసేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా ప్రణాళిక ప్రకారం సిద్ధమవ్వాలని, ఎటువంటి భయం, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండవద్దని, మనం ఆందోళన చెందితే పరీక్ష హాల్ లో చదివింది కూడా మర్చిపోతామని అన్నారు.మనం ప్రశాంతంగా ఉంటే పరీక్షలను బాగా రాసే అవకాశం ఉంటుందని, చదువుతో పాటు విద్యార్థులు ప్రతి రోజూ నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత సమయం నిద్రపోవాలని, మన శరీరానికి అవసరమైన విశ్రాంతి అందిస్తే పరీక్ష హాల్ లో బాగా ఉత్సాహంగా పరీక్ష వ్రాయ గలుగుతామని అన్నారు.మనం సంవత్సరం పాటు చదివిన చదువు పరీక్షలో వచ్చే ఫలితాలపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. 10వ తరగతి తర్వాత మనం



నిర్దేశించుకున్న లక్ష ్యం ప్రకారం ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. మనం ఎదిగిన తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, ఇతరుల ఎదుగుదలకు మనవంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం అదే పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ తరగతి నిర్వహణ, విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడుతూ గ్రూప్ గా ప్రదర్శించిన ప్రదర్శలను తరగతి గదిలో పిల్లల మధ్యలో కూర్చొని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషలో కమ్యూనికేట్ చేయాల్సి వస్తుందని, ఆంగ్ల భాషపై మనకు పట్టు ఉంటే మన టాలెంట్, జ్ఞానాన్ని ఇతరులకు చెప్పేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష ్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమం రూపొందించామని అన్నారు.గత 4



నెలల కాలంలో విద్యార్థులలో మంచి పురోగతి సాధించడం జరిగిందని అన్నారు. మనల్ని చూసి మరో 100 మంది ముందుకు వచ్చి చదువుకోవాలని ఆ స్థాయికి మనం ఎదగాలని అన్నారు. ఒక్క రోజులోనే ఏది సాధ్యం కాదని, రెగ్యులర్ గా చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాష నేర్చుకోవ డానికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆపేయవద్దని అన్నారు.అనంతరం తనికెళ్ళ గ్రామ సెంటర్ ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సాయుధురాలు మల్లు

కూసుమంచి, మార్చి 19 (ప్రభాతవార్త) : కూసుమంచి సీపీఎం కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు మల్లెల సన్మాతరావు మాట్లాతూ మల్లు స్వరాజ్యం ఉన్నతమైన భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కమ్యూనిస్టుల ప్రభావంతో తన చిన్ననాటి నుండి 13 సంవత్సరాల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లి తుపాకి చేతపట్టి పేద ప్రజల కోసం పోరాటం సాగించిన సాయుధ మహిళగా పేరుతెచ్చుకున్నారన్నారు. తుదిశ్వాస విడిచే వరకు తన మాటే ఒక తూటాగా పేద ప్రజల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన ధీశాలి అని అన్నారు. కార్మికవర్గ రాజ్యం సాధించాలని పోరాడిన యోధురాలు ఒక సందర్భంలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై శాసనసభలో తన గళాన్ని విప్పి పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిందన్నారు. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా మనం చేసే పోరాటనమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, గురుమూర్తి, గంగాధర్, వెంకటేశ్వరావు, పొట్ట పెంజర ప్రసాద్, నివాళులర్పించారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, మార్చి 19, ప్రభాత వార్త: మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని!!పరిస్థితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళ్ళు పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి





ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు వాల్ కు ఆనుకొని రోడ్డు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ నిర్మిస్తున్నామన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.